**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 86 గురువారం, అక్టోబర్ 24, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


### రాజకీయ కక్షసాధింపులో భాగంగానే..

## కొండా సురేఖ దిగజారుడు వ్యాఖ్యలు

**పబ్లిసిటీ కోసమే అవాస్తవ ఆరోపణలు.. వ్యక్తిగతంగా నాకు, పార్టీకి తీవ్ర నష్టం**

**ఆమె వ్యాఖ్యలు ఆవేదనకు గురిచేశాయి.. నాంపల్లి కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం**

**తదుపరి విచారణ 30కి వాయిదా.. బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసు**

**నేనూ నోటీసులతోనే బదులిస్తా.. కేటీఆర్ సుద్దపూసేమీ కాదు: బండి సంజయ్**



హైదరాబాద్, అక్టోబరు 23 : రాజకీయ కక్షసాధింపులో భాగంగా.. సమాజంలో తనకున్న పేరు ప్రతిష్ఠలను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే మంత్రి కొండా సురేఖ తన గురించి దిగజారుడు వ్యాఖ్యలు చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు. పబ్లిసిటీ కోసమే ఆమె అవాస్తవ ఆరోపణలు చేశారని.. అవి వ్యక్తిగతంగా తనకు, తన పార్టీకి తీవ్ర నష్టం కలిగించాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ నెల 10వ తేదీన నాంపల్లిలోని ప్రత్యేక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఎక్సైజ్ కోర్టులో కొండా సురేఖపై వేసిన క్రిమినల్ పరువు నష్టం దావా కేసుకు సంబంధించి.. కేటీఆర్ బుధవారం కోర్టుకు వచ్చి వాంగ్మూలం ఇచ్చారు. ఈ కేసులో సాక్షులుగా ఉన్న బీఆర్ఎస్ నాయకులు

(మిగతా 2వ పేజీలో)



## జీనోమ్ వ్యాలీలో బయోప్రాసెస్ సెంటర్

**థెర్మో ఫిషర్ సైంటిఫిక్ సంస్థ ప్రకటన**

**శ్రీధర్‌బాబు సమక్షంలో ఎంవోయూ**

**గంగారెడ్డి హత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టబోమన్న మంత్రి**

**'ముఖాముఖి'లో ఫిర్యాదుల స్వీకరణ**

హైదరాబాద్, అక్టోబరు 23 : అమెరికాకు చెందిన థెర్మో ఫిషర్ సైంటిఫిక్ సంస్థ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 'బయోప్రాసెస్ డిజైన్ సెంటర్ (బీడీసీ)'ను నెలకొల్పబోతోంది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కంపెనీ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. 10 వేల చదరపు అడుగుల నిర్మిత స్థలంలో 2025 తొలి త్రైమాసికంలో డిజైన్ సెంటర్ పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని మంత్రి తెలిపారు. బీడీసీ ఏర్పాటుతో స్థానిక ఫార్మా, లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. జీనోమ్ వ్యాలీ మూడో దశ విస్తరణ పనులు చురుకుగా

(మిగతా 2వ పేజీలో)

## నాతో పోటీ పడండి!

**మంత్రులు చురుగ్గా పనిచేయాలి: చంద్రబాబు**

**సంఘటనలపై ఎప్పటికప్పుడు స్పందించాలి**

**ప్రభుత్వం చేసే పనులనూ చెప్పుకోలేకపోతే ఎలా?**

**ఉచిత ఇసుక గురించి చెప్పలేకపోతున్నారు**

**కేంద్రం చేసిన పనులపైనా ప్రచారం చేద్దాం**

**2 నెలల్లో అభివృద్ధిని పట్టాలెక్కించాలి: కేబినెట్ భేటీలో సీఎం**



అమరావతి, అక్టోబరు 23 : 'మంత్రులందరూ నాతో పోటీ పడాలి.. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఇన్‌చార్జి మంత్రులు, స్థానిక మంత్రులు తక్షణమే స్పందించాలి. ప్రభుత్వం చేసిన మంచి పనులను కూడా మంత్రులు ప్రచారం చేసుకోలేకపోతున్నారు' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంత్రివర్గ సమావేశంలో పలు సూచనలు చేశారు. ఉచిత ఇసుక విధానం ప్రకటించి 15 రోజులవుతున్నా.. ప్రజలకు ఆ విషయాలను సరిగా చెప్పలేకపోతున్నారని ఆక్షేపిం చినట్లు తెలిసింది. ఈ విధానం సక్రమంగా అమలయ్యే బాధ్యతను జిల్లా, ఇన్‌చార్జి మంత్రులు తీసుకోవాలన్నారు. పెన్షన్లు ఇచ్చామని, అన్న క్యాంటీన్లు అమల్లోకి తెచ్చామని, రైతులకు కల్పించిన ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. విజయనగరం జిల్లాలో

(మిగతా 2వ పేజీలో)

## భయపెట్టాలని చూస్తే భయపడతామా?

**నేనూ నోటీసులతోనే బదులిస్తా.. కేటీఆర్ సుద్దపూసేమీ కాదు: సంజయ్**

**కేసీఆర్, కేటీఆర్ ఆరోపణలు చేస్తే రాజకీయం**

**మేం మాట్లాడితే పరువుకు భంగమా?: రాణి రుద్రమ**



హైదరాబాద్, అక్టోబరు 23 : "నాకు లీగల్ నోటీసులు ఇచ్చి భయపెట్టాలని చూస్తే భయపడేది లేదు, రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక లీగల్ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తుంది. ఈ తాటాకు చప్పుళ్లకు భయపడను" అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్.. తనకు లీగల్ నోటీసులు పంపడంపై సంజయ్ స్పందించారు. తనకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారన్న విషయాన్ని మీడియాలో చూసి

(మిగతా 2వ పేజీలో)



## శారదా పీఠానికి భూకేటాయింపులు రద్దు

**సంబంధిత జీవోల రద్దుకు కేబినెట్ ఆమోదం**

**మహిళలకు 3 ఉచిత సిలిండర్లకూ పచ్చజెండా**

**ఇసుకపై సీనరేజ్ తదితర పన్నుల రద్దు**

### ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా

## ఏఆర్ అనురాధ

**రిటైర్డ్ ఐపీఎస్ అధికారికి కీలక పదవి**



అమరావతి, అక్టోబరు 23 : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్(ఏపీపీఎస్సీ) చైర్‌పర్సన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి అర్కాట్ రాజారత్నం (ఏఆర్) అనురాధ నియమితులయ్యారు. ఆమె నియామకానికి గవర్నర్ ఆమో దం తెలపడంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ చైర్మన్‌గా నియమితులై ఐపీఎస్ అధికారి గౌతం సవాంగ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పదవికి రాజీనామా చేశారు. దీంతో తాజాగా చైర్‌పర్సన్‌ను నియమించారు. ఏపీపీఎస్సీ నిబంధనల ప్రకారం చైర్మన్ లేదా చైర్‌పర్సన్ గరిష్ఠ వయో పరిమితి 62 సంవత్సరాలు. దీంతో ఏఆర్ అనురాధ సుమారు ఏడాది కాలం ఈ పదవిలో కొనసాగే అవకాశం ఉంది. కాగా, తమిళనాడుకు చెందిన అనురాధ 1987లో ఐపీఎసకు ఎంపికయ్యారు. ఉమ్మడి ఏపీ కేడర్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఉమ్మడి ఏపీలో విభజన, సమైక్య ఉద్యమాలతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నప్పుడు అప్పటి హోం శాఖ.. అనురాధ కు సమన్వయ బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ కేడర్‌కు వచ్చిన ఆమె నిఘా విభాగం తొలి మహిళా అధిపతిగా నియమితులయ్యారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసి గత ఏడాది అక్టోబరులో అనురాధ పదవీ విరమణ చేశారు. అనురాధ భర్త నిమ్మగడ్డ సురేంద్ర బాబు కూడా

(మిగతా 2వ పేజీలో)



## మీలో ఒకరిగా ఉంటా!

**35 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. 17 ఏళ్ల వయస్సులోనే ప్రచారం చేశా**

**మీరు నా సోదరుడికి అండగా నిలిచారు.. నాకు అవకాశం కల్పిస్తే ఎంతో గౌరవం**

**వయనాడ్ ప్రజలకు ప్రియాంకా గాంధీ విజ్ఞప్తి.. వయనాడ్‌లో నామినేషన్ వేసిన ప్రియాంక**

**భారీ రోడ్డు షోతో నామినేషన్.. పాల్గొన్న సోనియాగాంధీ, రాహుల్, సీఎం రేవంత్, భట్టి**

వయనాడ్, అక్టోబరు 23: తనను గెలిపిస్తే మీలో ఒకరిగా.. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని వయనాడ్ ప్రజలకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా హామీ ఇచ్చారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల బరిలో దిగిన ఆమె బుధవారం భారీ రోడ్డుషో నిర్వహించి నామినేషన్ వేశారు. తద్వారా ప్రత్యక్ష ఎన్నికల్లోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా తనకు ఘన స్వాగతం పలికేందుకు హాజరైన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర పార్టీ సీనియర్ నాయకులు ఈ సభలో పాల్గొన్నారు. ప్రియాంక తన ప్రసంగంలో రాజకీయాల్లో తనకు 35 ఏళ్ల అనుభవం ఉందని పేర్కొన్నారు. 17 ఏళ్ల వయస్సులోనే తన తండ్రి దివంగత రాజీవ్‌గాంధీ కోసం 1989లో ప్రచారం చేశానని చెప్పారు. బీజేపీ నుంచి వయనాడ్ ఉప ఎన్నికల బరిలో దిగిన నవ్య హరిదాస్.. ప్రజలకు ప్రాతినిధ్యం వహించడంలో ప్రియాంకకన్నా తనకు ఎంతో అనుభవం ఉందని వ్యాఖ్యానించిన నేపథ్యంలో ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడినప్పుడు తాను ఇక్కడికి వచ్చానని, అప్పుడు తాను కలుసుకున్న వారందరూ బాధితులకు సాయం చేసినవారేనని ప్రియాంక తన ప్రసంగంలో తెలిపారు. వారి ధైర్యం తనను కదిలించిందన్నారు. మీలో ఒకరిగా, మీ కుటుంబసభ్యురాలిగా ఉండడం తనకు గౌరవం, అదృష్టం అవుతుందన్నారు. ప్రపంచమంతా తన సోదరుడు రాహుల్‌కి వెన్ను చూపినప్పుడు వయనాడ్ ప్రజలు అండగా నిలిచారని పేర్కొన్నారు. "మీ సమస్యలపై పోరాడతాను, ప్రతి ఒక్కరికి అండగా ఉంటాను" అని చెప్పారు. కేంద్రంలో బీజేపీ పాలనను

(మిగతా 2వ పేజీలో)

## రాజకీయ కక్షసాధింపులో భాగంగానే..

# కొండా సురేఖ దిగజారుడు వ్యాఖ్యలు

దాసోజు శ్రవణ్, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్ కూడా న్యాయస్థానానికి వచ్చారు. తొలుత కేటీఆర్ సుమారు అరగంట పాటు వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం దాసోజు స్టేట్‌మెంట్‌ను కోర్టు నమోదు చేసింది. మిగిలిన సాక్షుల వాంగ్మూలాలను 30వ తేదీన నమోదు చేస్తామని పేర్కొంటూ.. తదుపరి విచారణను అదే తేదీకి వాయిదా వేసింది. గత 18 ఏళ్లగా రాజకీయ జీవితంలో ఉన్న తనపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆవేదనకు గురి చేశాయని కేటీఆర్ కోర్టులో వాపోయారు. "ఈ కేసులో సాక్షులుగా పేర్కొన్న వారు నాకు 18 ఏళ్లగా తెలుసు. సురేఖ చేసిన వ్యాఖ్యల పట్ల వారు నాకు ఫోను చేసి బాధపడ్డారు. ఆ తర్వాత నేనే వార్తా చానళ్లలో ఆమె వ్యాఖ్యలు చూసి షాక్‌కు గురయ్యా. నేను అమెరికాలో ఆరేళ్ల పాటు ఉన్నతవిద్య అభ్యసించా. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేందుకు తిరిగి రాష్ట్రానికి వచ్చా. 2006 నుంచి 2009 మధ్య టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశా. తెలంగాణ ఉద్యమంలో భాగంగా అనేక పోరాటాలు చేశా. 2009 నుంచి సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఐదుసార్లు భారీ మెజారిటీతో గెలిచా. 2014 నుంచి 2023 వరకూ మంత్రిగా పనిచేశా. ఐటీశాఖ మంత్రిగా రాష్ట్రానికి ఎన్నో కంపెనీలను తీసుకొచ్చా. 2018లో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంగ్‌గా ఎన్నికయ్యా. బ్యాడ్మింటన్‌తో పాటు వివిధ క్రీడా సంఘాలతో కలిసి పనిచేశా. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నా. ప్రజా జీవితంలో గౌరవ మర్యాదలు కలిగి ఉన్న నాపై ఒక బాధ్యతాయుతమైన మంత్రి స్థానంలో ఉండి కొండా సురేఖ అసత్య ఆరోపణలు చేశారు. ఎలాంటి ఆధారాలూ లేకుండా ఆమె చేసిన అవాస్తవ వ్యాఖ్యలు సమాజంపై చెడు ప్రభావం చూపుతాయి. నా పరువు ప్రతిష్ఠలను దెబ్బతీసే విధంగా ఆమె చేసిన వ్యాఖ్యలు అనేక మాధ్యమాల్లో ప్రసారమయ్యాయి" అని కేటీఆర్ చెప్పారు. "నేను ఫోన్ ట్యాపింగ్ చేశానని, డ్రగ్స్ తీసుకుంటానని, ఇతరులను డ్రగ్స్ తీసుకునేలా ప్రేరేపించానని, డ్రగ్స్ అలవాటు చేశానని సురేఖ నిరాధార ఆరోపణలు చేశారు. 'ఎన్' కన్వెన్షన్ కూల్చకుండా ఉండాలంటే సమంతను నా దగ్గరు పంపించాలని నేను అడిగానని, అందువల్లే నాగచైతన్య-సమంతకు విడాకులు తీసుకున్నారని సురేఖ అసత్య వ్యాఖ్యలు చేశారు. ఆమె చేసిన మరిన్ని వ్యాఖ్యలను నా నోటితో చెప్పలేకపోతున్నా. వాటిని లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌లో పొందుపొర్చా" అని కేటీఆర్ వివరించారు. తనపై నిరాధార ఆరోపణలు చేసిన కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాన్ని కేటీఆర్ కోరారు.

**అయినా మారలేదు..**

గతంలోనూ తనపై కొండా సురేఖ కొన్ని అసత్య వ్యాఖ్యలు చేశారని, అప్పుడు ఆమె తీరుపై ఎన్నికల సంఘం కూడా మండిపడిందని.. కోర్టు నుంచి బయటకు వచ్చిన అనంతరం కేటీఆర్ గుర్తుచేశారు. "అయినా ఆమె వ్యవహారశైలిలో మార్పు రాలేదు. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే ఊరుకునేది లేదు. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని తేల్చిచెప్పారు. కాగా.. వాంగ్మూలం ఇచ్చేందుకు వచ్చిన కేటీఆర్ కోర్టు ప్రాంగణంలోని క్యాంటీన్‌కు వెళ్లి ఇరానీచాయ్, ఉస్మానియా బిస్కెట్ల రుచి చూశారు. అనంతరం నాంపల్లిలోని పలు దుకాణాలకు వెళ్లి యజమానులు, కొనుగోలుదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు కేటీఆర్‌తో సెల్ఫీలు తీసుకున్నారు.

**మధ్యంతర ఉత్తర్వులు..**

కొండా సురేఖపై కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల సివిల్ పరువు నష్టం దావాకు సంబంధించి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ విషయంపై ఆమె బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలూ చేయకుండా కోర్టు మధ్యంతర ఇన్‌జంక్షన్ ఆర్డర్ ఇచ్చి.. తదుపరి విచారణను 27వ తేదీకి వాయిదా వేసిందని కేటీఆర్ తరఫు న్యాయవాదులు తెలిపారు. మరోవైపు.. మంత్రి సురేఖపై నటుడు అక్కినేని నాగార్జున దాఖలుచేసిన క్రిమినల్ పరువు నష్టం దావా విచారణ కూడా 30వ తేదీకి వాయిదా పడింది. బుధవారం నాంపల్లిలోని ప్రత్యేక జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఎక్సైజ్ కోర్టులో ఈ దావాపై విచారణ జరిగింది. ఈ కేసులో సమన్లు అందుకున్న కొండా సురేఖ తన తరఫున న్యాయవాది గుర్మీత్ సింగ్‌ను వకాలత్‌గా పెట్టుకున్నారు. అనివార్య కారణాల వల్ల మంత్రి సురేఖ హాజరు కాలేకపోతున్నారని గుర్మీత్ సింగ్ కోర్టుకు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి కౌంటర్ ఇచ్చేందుకు సమయం కోరినట్టుగా తెలుస్తోంది.

**బండికి కేటీఆర్ లీగల్ నోటీసులు**

కేంద్రమంత్రి బండి సంజయ్ ఈనెల 19న తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోని బహిరంగ క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటారని, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పాత్ర ఉందని, వివిధ కేసుల నుంచి తప్పించుకునేందుకు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని గోప్యంగా కేటీఆర్ కలిశారని బండి సంజయ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. వాటికి ఆధారాలు చూపించాలని.. లేదా ఆ నిరాధార వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, వారం రోజుల్లోగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేదంటే క్రిమినల్ పరువు నష్టం దావా వేస్తామని కేటీఆర్ తరఫు న్యాయవాదులు నోటీసుల్లో పేర్కొన్నారు.

# శారదా పీఠానికి భూకేటాయింపులు రద్దు

**సంబంధిత జీవోల రద్దుకు కేబినెట్ ఆమోదం**

**మహిళలకు 3 ఉచిత సిలిండర్లకూ పచ్చజెండా**

**ఇసుకపై సీనరేజ్ తదితర పన్నుల రద్దు**



అమరావతి, అక్టోబరు 23 : విశాఖ శారదాపీఠానికి గత ప్రభుత్వం జరిపిన భూకేటాయింపులను రద్దుచేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. సంబంధిత జీవోలను రద్దుచేయాలని తీర్మానించింది. అలాగే మహిళలకు దీపావళి కానుక ప్రకటించింది. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎన్నిక ల ముందు ఇచ్చిన హామీని ఈ నెల 31 నుంచి అమలు చేసేందుకు ఆమోదముద్ర వేసింది. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఉచిత ఇసుకలో సీనరేజ్ తదితర పన్నుల రద్దు, ఆలయ పాలకమండళ్లలో సభ్యుల సంఖ్య పెంపు, బ్రాహ్మణులు, నాయీబ్రాహ్మణుల నియామకం, శారదాపీఠానికి భూకేటాయింపులు రద్దు తదితర నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర వెల్లడించారు. దీపావళి(31వ తేదీ) నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు కానుండగా.. దీనికి 3-4 రోజుల ముందే బుకింగ్ ప్రారంభించనున్నట్లు మనోహర్ తెలిపారు. సిలిండర్ ధరను డెలివరీ సమయంలో లబ్ధిదారులే చెల్లించాల్సి ఉంటుందని.. డెలివరీ అయిన 48 గంటల్లో ఆ డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభు త్వం జమ చేస్తుందని చెప్పారు. 31 నుంచి మార్చి నెలాఖరులోపు ఒక దఫా సిలిండర్ పొందవచ్చన్నా రు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి 4 నెలలకు ఒక సిలిండర్ చొప్పున.. ఏప్రిల్ 1 నుంచి జూలై నెలాఖరు వరకు మొదటిది, ఆగస్టు 1 నుంచి నవంబరు నెలాఖ రు వరకు రెండోది, డిసెంబరు 1 నుంచి మార్చి నెలాఖరు వరకు మూడో సిలిండర్ పొందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఒక విడతలో సిలిండర్‌పై రాయి తీ కింద ప్రభుత్వంపై రూ.894.92 కోట్లు, మూడు విడతల్లో ఏడాదికి రూ.2,684 కోట్లు భారం పడుతుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నా రు. కార్డుల డిజైన్లు ఖరారు చేసిన వెంటనే మంజూ రు చేస్తామన్నారు. శారదాపీఠానికి తిరుమలలో గత ప్రభుత్వం 9 వేల చదరపు అడుగులు కేటాయించ గా.. పీఠం ఏకంగా 25 వేల చ.అడుగుల్లో నిర్మాణాలు చేసి అద్దెలకు ఇచ్చుకుంటోందని పార్థసారథి తెలిపా రు. ఇసుక పూర్తిగా ఉచితంగా అందించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని రవీంద్ర చెప్పారు. గత ప్రభుత్వంలో మెట్రిక్ టన్నుకు రూ.475 చొప్పున లెక్కాపత్రం లేకుండా ఇసుక విక్రయించారని.. కూటమి ప్రభుత్వం దీనికి స్వస్తి పలికిందన్నారు. ఎవరైనా సొం త వాహనం తెచ్చుకుని నదిలో ఇసుకను తీసుకెళ్లొచ్చ ని.. అయితే వెబ్‌సైట్ లో గ్రామ/వార్డు సచివాలయంలో సమాచారం కోసం నమోదు చేసుకోవాలని సూచించారు.

**కేబినెట్ కీలక నిర్ణయాలివీ..**

విశాఖపట్నం జిల్లా పెందుర్తిలోని శారదాపీఠానికి సర్వే నంబర్లు 102, 102/2, 103ల్లోని 15 ఎకరాల ప్రభుత్వ భూమిని ధారాదత్తం చేస్తూ జారీ చేసిన జీవోలు 343, 64, 47ల రద్దు. ఇసుకపై సీనరేజ్ ఫీజు, డీఎంఎఫ్, ఎంఈఆర్ఐటీ మినహాయిస్తూ ఉచిత ఇసుక విధానం-2024లో సవరణలు. గ్రామ పంచాయతీల పరిధిలో సొంత అవసరాలకు ట్రాక్టర్లతో ఇసుక తరలింపునకు అనుమతి. పట్టాభూములతోపాటు, డీకేజీ పట్టా భూ ముల్లోనూ ఇసుక తవ్వకాలకు అనుమతి. జీవోలను అప్‌లోడ్ చేసేందుకు జీవోఐఆర్ వెబ్‌పోర్టల్ పునరుద్ధరణకు ఆమోదం. రివర్స్ టెండరింగ్ రద్దు.. కేంద్రం సహా అన్ని రాష్ట్రా లు టెండర్ల విధానంలో కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) గైడ్ లైన్స్‌నే అనుసరిస్తున్నాయి. ఏపీలోనూ వీటినే పాటించాలని నిర్ణయం. రూ.వంద కోట్లు దాటిన టెండర్లను పరిశీలించేందుకు గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన జ్యుడీషియల్ ప్రివ్యూ కూడా రద్దు. దేవాలయ ట్రస్టు బోర్డుల్లో మరో ఇద్దరు సభ్యుల పెంపు. బ్రాహ్మణ సంఘం నుంచి ఒకరిని, నాయీ బ్రాహ్మణ సంఘం నుంచి ఇంకొకరిని ఎంపిక చేస్తూ రూపొందించిన బిల్లుకు ఆమోదం. రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికిగాను వరి సేకరణ కోసం మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,800 కోట్ల మేర రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారెంటీ. అలాగే విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర సహకార బ్యాంకు నుంచి ఇప్పటికే పొందిన రూ.80 కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ కొనసాగింపు. చెవిటి, మూగ, కుష్టు వ్యాధిగ్రస్తులపై వివక్ష నిర్మూలన ముసాయిదా బిల్లుకు ఆమోదం. విశాఖలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో 27 టీచింగ్ పోస్టులు, 56 నాన్ టీచింగ్ పోస్టుల మంజూరు. పదోన్నతులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ. 50 పడకల మంగళగిరి ఏరియా ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి రూ.52.22 కోట్ల అంచనా వ్యయానికి ఆమోదం. 73 అదనపు పోస్టుల మంజూరు.

**వ్యవస్థలను నిర్వీర్యం చేసి నిందలా: అనిత**

ఐదేళ్లు వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వారే నిందలు వేయడం హాస్యాస్పదమని హోం మంత్రి అనిత అన్నారు. డాక్టర్ సుధాకర్, ఓం ప్రతాప్, వరప్రసాద్‌లను వేధించినప్పుడు దళితులు గుర్తుకు రాలేదా అని మాజీ సీఎం జగన్‌ను ఆమె నిలదీశారు. విజయవాడ నడిబొడ్డున దళిత వికలాంగ మహిళపై మూడ్రోజుల పాటు అత్యాచారం జరిగినప్పుడు.. అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు పరామర్శకు వెళ్తే వాసిరెడ్డి పద్మతో కేసు పెట్టించలేదా? గతం మీరు మరచిపోయినా మేం మరచిపోం. ఆస్తి తగాదాలతో తల్లి, చెల్లిపై కోర్టుకెళ్లడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం' అని మండిపడ్డారు. కాగా, ఇసుకను అక్రమంగా తవ్వినా.. అక్రమ రవాణాకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్టు ప్రయోగిస్తామని గనుల మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# ఒకట్రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలతాయి!

**ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి సహా 10 అంశాల్లో చర్యలు**

**ప్రధాన నేతలకు షాక్ తప్పదు పూర్తి ఆధారాలతో ఫైళ్లు సిద్ధం**

**తప్పు చేసింది ఎవరైనా విడిచిపెట్టం**

**దక్షిణ కొరియాలో రెవెన్యూ మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు**

హైదరాబాద్, అక్టోబరు 23 : దీపావళికి ముందే రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ బాంబు పేల్చారు. దక్షిణకొరియా రాజధాని సియోల్‌లో హాన్ నది పునరుజ్జీవనంపై అధ్యయనానికి వెళ్లిన పొంగులేటి అక్కడ ఓ తెలుగు చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకట్రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలబోతున్నాయని.. ప్రధాన నేతలకు పెద్ద షాక్ ఇవ్వబోతున్నట్లు చెప్పారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి వంటి సుమారు 8 నుంచి 10 ప్రధాన అంశాల్లో చర్యలు ఉంటాయన్నారు. ఇందుకు సంబంధించి అన్ని సాక్ష్యాధారాలతో ఫైళ్లు కూడా సిద్ధం చేశామని తెలిపారు. సియోల్ నుంచి హైదరాబాద్ చేరేలోపే ఈ చర్యలు ప్రారంభమవుతాయన్నారు. ఇది కక్ష్యసాధింపు కాదని.. పూర్తి ఆధారాలతో సర్కారు చర్యలు తీసుకోబోతోందని స్పష్టం చేశారు. తప్పు చేసింది ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి విచారణ దాదాపు పూర్తయిందని, మొత్తానికి ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఎలాంటి చర్యలు లేవని ప్రజలు భావించవద్దని, వారు కోరుకునే విధంగా పూర్తి ఆధారాలతో ముందుకు రాబోతున్నామని వెల్లడించారు.

**అన్ని భూ సమస్యలకు చెక్ పెట్టేలా..**

భూహక్కులపై సామాన్య రైతుల నుంచి భూస్వాముల వరకు ఎవరికి అపోహలకు తావు లేకుండా అన్ని సమస్యలకు చెక్‌పెట్టేలా కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తెస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కొత్త ఆర్వోఆర్ చట్టం ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు. అభద్రతలో ఉన్న లక్షలాది మంది రైతులకు ఇందిరమ్మ ప్రభుత్వం భరోసా కల్పించబోతోందని స్పష్టం చేశారు. 15 దేశాల్లో అమల్లో ఉన్న ఉత్తమ రెవెన్యూ విధానాలను అధ్యయనం చేసి కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని రూపొందించామన్నారు. అంతేకాకుండా ముసాయిదాపై సామాన్య రైతులు, మేధావుల నుంచి అభిప్రాయాలు సేకరించి వారి సూచనలు, సలహాలను క్రోడీకరించి చట్టంలో పొందుపర్చామని వెల్లడించారు. ధరణి లోపాల వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. లక్షలాది ఎకరాల భూరికార్డులను విదేశీ సంస్థల చేతిలో పెట్టిన కేసీఆర్.. పోర్టల్ నిర్వహణ పేరుతో రూ.కోట్ల ఖర్చు చేశారని ఆరోపించారు. పార్ట్-బీలో ఉన్న 13 లక్షల ఎకరాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంతోపాటు ధరణిలో కనిపించకుండా ఉన్న భూములను బయటపెట్టి అర్హులకు, హక్కుదారులకు దక్కేలా చూస్తామని చెప్పారు. గతంలో మాన్యువల్‌గా ఉన్న పహాణీలో 32 కాలాలు ఉండేవని అవన్నీ గత ప్రభుత్వం తొలగించి ధరణి ముసుగులో ఒకే కాలం పెట్టి గందరగోళ పరిస్థితిని సృష్టించిందన్నారు. ఇదే కాలంలో మార్పులు చేసి సుమారు 14 కాలాలు ఉండేలా ధరణి పేరు మార్చి కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తేబోతున్నామన్నారు. ప్రతి రైతుకు క్లియర్ టైటిల్‌తో డాక్యుమెంట్ ఉండబోతోందని వివరించారు.

## జీనోమ్ వ్యాలీలో బయోప్రాసెస్ సెంటర్

సాగుతున్నాయని వివరించారు. నవంబర్ 18న ఫార్మా రంగానికి అవసరమయ్యే కృత్రిమ మేధ సదస్సు జరుగుతుందని తెలిపారు.

**ఎవరున్నా వదిలిపెట్టేది లేదు..**

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడు, కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్య వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. అత్యంత సన్నిహితుడైన నేత చనిపోవడంతో జీవన్‌రెడ్డి బాధలో ఉన్నారని చెప్పారు. గంగారెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో మంత్రితో ముఖాముఖిలో పాల్గొన్న శ్రీధర్‌బాబు.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజల నుంచి వినతిపత్రాలు, ఫిర్యాదులు స్వీకరించారు. టీపీసీసీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు తాను జీవన్‌రెడ్డిని కలిశానని, గంగారెడ్డి హత్యపై పూర్తి విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డీజీపీకి, జిల్లా ఎస్పీకి ఆదేశాలిచ్చామన్నారు.

## నాతో పోటీ పడండి!

డయేరియాలాంటి సంఘటనలపై స్థానికంగా ఉన్న మంత్రులు వెంటనే స్పందించి ఉండాల్సిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తోందని.. రూ.100 కోట్లతో పలు చోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తోందని, ఈ విషయాలపై కూడా ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు.

**బోగస్ పెన్షన్లపై ఉపసంఘానికి నో**

బోగస్ పెన్షన్ల రద్దు, పెన్షన్ మంజూరు విధి విధానాలపై 8 మంది మంత్రులతో ఉపసంఘం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కేబినెట్ తిరస్కరించింది. పెన్షన్లు రద్దు చేసేందుకు ప్రస్తుతమున్న ఆరంచెల విధానాన్ని కూడా ఎత్తివేయాలని తీర్మానించింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రూపొందించిన అర్హతల ఆధారం గా పెన్షన్లు మంజూరుచేయాలని, తప్పుడు విధానంలో అనర్హులెవరైనా పెన్షన్లు పొందినట్లు ఫిర్యాదులొస్తే గ్రామసభలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసినట్లు సమాచారం.

**రాష్ట్రావతరణ వేడుక ఎప్పుడు?**

రాష్ట్రావతరణ దినోత్సవం ఎప్పుడు జరపాలనే అంశంపై కేబినెట్ భేటీలో కీలక చర్చ జరిగింది. పొట్టి శ్రీరాములు 1952 డిసెంబరు 15న ఆత్మార్పణ చేశారని, 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటైతే.. ఉమ్మడి ఏపీ నవంబరు 1న ఆవిర్భవించిందని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ నుంచి ఏపీ జూన్ 2న విడిపోయిన తేదీపైనా చర్చ జరిగింది. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణను తెలుగుజాతి గుర్తించాలని సీఎం పేర్కొన్నారు. జూన్ 2న ఏర్పడిన నవ్యాంధ్రను ఎలా గుర్తించాలనే అంశంపైనా చర్చ జరిగింది. గత టీడీపీ హయాంలో జూన్ 2 నుంచి వారం రోజుల పాటు నవ నిర్మాణ దీక్షలు చేపట్టామని మంత్రులు ప్రస్తావించారు. ఉచిత ఇసుక అమలుపై మంత్రులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిపై అక్రమాలకు పాల్పడిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

## భయపెట్టాలని చూస్తే భయపడతామా

తెలుసుకున్నానని తెలిపారు. మొదటగా కేటీఆరే తనపై వ్యక్తిగత ఆరోపణలు చేయడంతో పాటు అవమానించారని, అందుకు బదులుగానే తాను మాట్లాడానని పేర్కొన్నారు.. ఇప్పటివరకు మాటలకు.. మాటలతోనే బదులిచ్చానని, ఇకపై లీగల్ నోటీసులకు.. నోటీసులతోనే బదులిస్తానని పేర్కొన్నారు. తాము చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులమని, చట్టం, న్యాయం ప్రకారమే ముందుకువెళ్తామన్నారు. కేటీఆర్ ఏమైనా సుద్దపూస అనుకుంటున్నాడేమోనని, కానీ ఆయన భాగోతం ప్రజలకు తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసంటూ బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాగా బీఆర్ఎస్ నేతల లీగల్ నోటీసులకు, తాటాకు చప్పుళ్లకు బీజేపీ నాయకులు భయపడరంటూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్.. కేంద్ర హోం శాఖ సహాయమంత్రికి లీగల్ నోటీసులు పంపడంపై ఆమె స్పందించారు. కేటీఆర్ లీగల్ నోటీసులను ఖండిస్తున్నట్టు బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రజలు అధికారం నుంచి దిగిపొమ్మని ఇప్పటికే తీర్పు ఇచ్చారని, అయినా ఇంకా అధికారంలో ఉన్నారనుకుని ప్రతిపక్ష నాయకులకు నోటీసులు ఇస్తున్నారని అన్నారు. తాము తలుచుకుంటే భవిష్యత్తు మొత్తం నోటీసులు చదువుకోవడానికే సరిపోతుందంటూ హెచ్చరించారు. గతంలో కేసీఆర్, కేటీఆర్ అనేకసార్లు ఇతర పార్టీల నాయకులపై ఇష్టారీతిన మాట్లాడారని, వారు మాట్లాడినా, ఆరోపణలు చేసినా రాజకీయం.. అదే బీజేపీ నాయకులు మాట్లాడితే పరువుకు భంగం కలుగుతుందా? అని నిలదీశారు. ఇప్పటికైనా నోరు అదుపులోపెట్టుకోవాలని కేటీఆర్‌కు సూచించారు. ఈ సందర్భంగా గతంలో ఒక సభలో కేసీఆర్ మహిళలను కుక్కలు అంటూ దురహంకారంతో మాట్లాడారని రుద్రమ గుర్తుచేశారు.

## ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా ఏఆర్ అనురాధ

ఐపీఎస్ అధికారే. ఆయన కూడా ఏపీ కేడర్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. గత వైసీపీ ప్రభుత్వం ఏపీపీఎస్సీని భ్రష్టు పట్టించింది. గ్రూప్-1 పరీక్షలు, భర్తీ విధానాన్ని అక్రమాలకు వేదికగా మార్చింది. పదే పదే సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి గందరగోళం సృష్టించింది. ఈ అక్రమాలను అభ్యర్థులు ఆధారాలతో నిరూపించడంతో ఏపీపీఎస్సీ పరువు పోయిం ది. ప్రభుత్వం మారడంతో వీటిపై విచారణ చేస్తారని భావించిన అప్పటి చైర్మన్ గౌతంసవాంగ్ రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఉద్యోగార్థులు ఎన్నో ఆశలు పెట్టుకున్న ఏపీపీఎస్సీని గాడిలో పెట్టాల్సిన బాధ్యత అనురాధపైనే ఉంది.

## మీలో ఒకరిగా ఉంటా!

వివరిస్తూ... తమను ఎన్నుకొన్న ప్రజలనే అధికారంలో ఉన్నవారు విభజించే పరిస్థితి నెలకొందన్నారు. వారు ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికి వెనుకాడరని ఆమె విమర్శించారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. తనను ఆదరించినట్లే తన సోదరిని కూడా ఆదరించాలని వయనాడ్ ప్రజలను కోరారు. రాహుల్ వయనాడ్‌తోపాటు యూపీలోని రాయబరేలి నుంచి లోక్‌సభకు ఎన్నికయి.. వయనాడ్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించడంతో ఇక్కడ ఉప ఎన్నిక తప్పనిసరి అయ్యింది. బహిరంగ సభలో ప్రసంగం అనంతరం ప్రియాంక వయనాడ్ కలెక్టరేట్‌కు చేరుకుని నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట రాహుల్, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఉన్నారు. అనంతరం రాహుల్, ప్రియాంక వయనాడ్‌లో కొండచరియలు పడి ప్రాణాలు కోల్పోయిన వారిని ఖననం చేసిన పుతుమల సామూహిక శ్మశానవాటికకు చేరుకుని నివాళులు అర్పించారు. కాగా తనకు రూ. 12 కోట్ల ఆస్తులు ఉన్నాయని ప్రియాంక తన నామినేషన్ పత్రాల్లో పేర్కొన్నారు.

## పారిశ్రామిక ఆల్కహాల్‌పై రాష్ట్రాలదే అధికారం

**దీనిని కేంద్రం అడ్డుకోలేదు**

**రాజ్యాంగంలోని ఎంట్రీ 8 స్పష్టతనిస్తోంది**

**1990 నాటి తీర్పును తిరగరాస్తూ సుప్రీంకోర్టు 8:1 మెజారిటీ తీర్పు**

**ఆ అధికారం కేంద్రానిదేనంటూ జస్టిస్ నాగరత్న విడిగా తీర్పు**

న్యూఢిల్లీ, అక్టోబరు 23: పారిశ్రామిక ఆల్కహాల్ తయారీ, సరఫరాలపై నియంత్రణ అధికారం రాష్ట్రాలదేనని (శాసన సభలదేనని) సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఔషధాలు, టెక్స్‌టైల్స్, డైలు, యాంటీఫ్రీజ్ సమ్మేళనాలు, ఇంక్‌లు, సాల్వెంట్లు, క్లీనర్లు, సౌందర్య సాధనాలు తదితర ఉత్పత్తుల తయారీలో ఉపయోగించే పారిశ్రామిక ఆల్కహాల్‌పై ఇప్పటి వరకూ కేంద్రప్రభుత్వానికే నియంత్రణ ఉంటూ వస్తోంది. 1990లో సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం పారిశ్రామిక ఆల్కహాల్ (రెక్టిఫైడ్ స్పిరిట్ అని కూడా అంటారు) ఉత్పత్తి, సరఫరా తదితర ప్రక్రియలపై కేంద్రానికే అధికారం ఉంటుందని తీర్పు ఇచ్చింది.



## సుబ్బలక్షుమ్మ పార్ధివాదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లి మాజి VRO అయోధ్య పురం ధర్మా రెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు పెద్ది రెడ్డి ప్రసాద్ రెడ్డి అమ్మ అయోధ్యపురం సుబ్బలక్షుమ్మ గారు స్వర్గస్టులు అయినారు స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు వెంటనే సంఘటన స్థలంకు చేరుకొని ఆమె పార్ధివాదేహాని సందర్శించి నివాళులు అర్పిచారు. వారితో మాజి ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి గారు, సర్పంచ్ భూషన్ రెడ్డి, చిన్నరెడ్డి, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బరెడ్డి,కనపర్తి చెన్నారెడ్డి, దువూరి ఆంజనేయులు తదితరులు.




## రాష్ట్రస్థాయి క్రీడల్లో ఎంపికైన..! నారాయణ స్కూల్ విద్యార్థులు కరాటే క్రీడల్లో, సత్తా చాటుతున్న రైల్వే కోడూర్ "ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 23 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణం నందు నారాయణ స్కూల్ విద్యార్థులు. కరాటి క్రీడల్లో రాష్ట్రస్థాయి లో ఎంపికయ్యారు, వై లాస్య అండర్ 17 జాతీయస్థాయిలో ఎంపిక అయింది, మరియు పి పవన్, బి రూప శ్రీ, ఎస్ ముదిహ, రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను ప్రశంసింపడానికి రైల్వే కోడూర్ మండల ఎస్సై నవీన్ బాబు పాఠశాలకు విచ్చేసి వారిని అభినందించారు, ఎస్సై నవీన్ బాబు మాట్లాడుతూ.. ఆడపిల్లలకి రక్షణ నిమిత్తము ఈ కరాటి విద్య అవసరము వీరికి మునుముందు ఎంతో ఉపయోగపడుతుంది, అలాగే ఎంతో కష్టపడితే తప్ప ఇలాంటి విజయాలు సాధించలేదు. అలాగే విద్యార్థులు క్రీడల్లోనే కాకుండా అన్ని రంగాల్లోనూ విజయాలను సాధించాలని తెలియజేశారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ వారు వెంకట సుధాకర్ ఆత్మరక్షణ విషయమై ఆడపిల్లలు ఈ కరాటే విద్య ఎంతో ఉపయోగకరమైనది ప్రతి ఆడపిల్ల ఈ విద్య అభ్యసించడం చాలా ప్రాముఖ్యమైనది. అని ఆయన తెలియజేశారు, నారాయణ స్కూల్ పాఠశాల బృందం హర్షం వ్యక్తం చేశారు...



## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసినా, దాడులకు పాల్పడినా పార్టీ నుంచి బహిష్కరిస్తాం

జనసముద్రంన్యూస్, అక్టోబర్23.జర్నలిస్టులను ఎవరైనా ఇబ్బంది పెట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అది ఏ పార్టీకి చెందిన వారైనా సరేనని సీఎం చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల జర్నలిస్టులపై కొన్ని సంఘటనలు జరిగిన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దృష్టికి జర్నలిస్టుల సంఘాల నేతలు తీసుకెళ్ళడంతో వారివురు సానుకూలంగా స్పందించడం పై జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## పామిడిలో టిడిపి నాయకుల సమావేశం

## అనంత ఎంపీ అంబికాపై తప్పుడు ఆరోపణలు చేస్తే తాటతీస్తాం

### - వైసిపి పై సవాల్ విసిరిన టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మండ్లరాజు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23 ( పామిడి ) అనంతపురం జిల్లా, పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పై వైసిపి తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదంటూ టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మండ్ల రాజు మండిపడ్డారు. బుధవారం పామిడి పట్టణంలో ఉన్న అంబేద్కర్ భవనంలో మండ్ల రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఒక న్యూస్ ఛానల్లో అనంతపురం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అంబికా లక్ష్మీనారాయణపై వైసిపి తప్పుడు ఆరోపణలు చేయడం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఖబర్దార్ వైసిపి నాయకుల్లారా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో మీరు చేసిన పాలనను చూసి ప్రజలు విసిగిపోయి మీకు 11 సీట్లు మాత్రమే మిగిల్చారని పేర్కొన్నారు. నేడు అనంతపురం ఎంపీగా ఎన్నికైన అంబికా లక్ష్మీనారాయణ ప్రజలతో మరింత మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.అది చూసి వైసిపి నాయకులు ఓర్వలేక ఆయనపై తప్పుడు ప్రచారాలు చేయడం సమంజసం కాదన్నారు. ఇలాంటి ఎంపీ అనంతపురం జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉండడం ఎంతో సంతోషకరమని తెలిపారు. మా అనంతపురం ఎంపీ అంబికా పై తప్పుడు ఆరోపణలు చేస్తే తాట తీస్తామని టిడిపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, బీసీ సెల్ అధ్యక్షుడు టి ఓబులేసు, సుధీర్, అశోక్ మరియు టీడీపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అధికారులు ప్రజలతో స్నేహంగాఉండాలి...!!లిజిల్లా కలెక్టర్ శ్రీధర్





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 23 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా, రాజంపేట లో నేడు బుధవారం కళంజలి కల్యాణ మండపం నందు సబ్ కలెక్టర్ నైధియా దేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతు. రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, శాఖ ప్రతిష్టను పెంచేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని రాజంపేట డివిజన్ తహసీల్దార్లు, డీటీలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు వీఆర్వో, వీఆర్ఏలతో రెవిన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయం, సిసీఎల్ఏ కార్యాలయం, మరియు పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారం, డివిజన్ లో ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్స్ పరిశీలన, హైకోర్టు, ఆర్టిఐ, జాతీయ మానవ హక్కులు, లోకాయుక్త కమిషన్ కేసులు, అభివృద్ధి కార్యక్రమాలలో భూసేకరణ, అలియనేషన్ ప్రతిపాదనలు, నాలా కేసులు, డివిజన్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తీర్మానాలు వాటి అమలు, ఓటరు జాబితా సవరణ తదితర అంశాలలో జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యం. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలి. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలి, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయండి. ప్రజల వద్ద మంచి పేరు సంపాదించుకోవాలి. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని ఉద్బోధించారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టపరకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించడమే మన ధ్యేయం కావాలని, ఆ దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులలో మొత్తం వచ్చిన దరఖాస్తులు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, ప్రగతిలో ఉన్నవి ఎన్ని, పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి, ఎస్ఎల్ఏ పరిధిలో ఉన్న దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తుల పై సమీక్షించారు. రీఓపెన్ అయిన దరఖాస్తు లకు సంబంధించి కారణాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు జారీ చేశారు. పిజిఆర్ఎస్ అన్నది ముఖ్యమంత్రి కి అత్యంత ముఖ్యమైనది. ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోంది. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే మన బాధ్యత. సీఎం ఓ కార్యాలయం నుంచి దరఖాస్తులు వచ్చినప్పుడు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను పారదర్శకంగా విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని నాణ్యతగా సమస్యను పరిష్కరించాలన్నారు. తమ పరిధిలో దరఖాస్తులను మూడు రోజుల్లో పరిష్కరించాలి. నోటీస్ ఇవ్వాల్సి వస్తే 15 రోజులు, ఒకవేళ పై స్థాయిలో జేసీ మరియు కలెక్టర్ స్థాయికి వెళ్లాల్సి ఉంటే మొత్తంగా నెల రోజుల లోపల ఆ సమస్యను పరిష్కరించేందుకు తాసిల్దార్లు కృషి చేయాలన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. రాజంపేట డివిజన్ లో ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ భూముల పరిశీలనను సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో బాగా నిర్వహించారని, ఇందుకు సబ్ కలెక్టరును, తాసిల్దారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే ముటేషన్ కరెక్షన్స్, మీసేవ అంశాల్లో కూడా రాజంపేట డివిజన్ ప్రగతి బాగుందని ప్రశంసించారు. ఇలాగే ప్రతి అంశం లో కూడా పనితీరును మెరుగుపరచుకొని డివిజన్ ను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.కోర్టు కేసులు లోకాయుక్త మరియు జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. నిర్ణీత వ్యవధిలో కౌంటర్లు ఫైల్ చేయాలి. కం కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత కాలపరిమితిలోగా కౌంటర్లు సబ్మిట్ చేయాలని కోరారు. నాలా కేసులను, డివిజన్ పరిధిలో భూ అభివృద్ధి పనుల భూసేకరణ, అలియనేషన్ అంశాలను సమీక్షించి తగు సూచనలు చేశారు. రాజంపేట మున్సిపాలిటీలో మురుగునీటి శుద్ధి కార్యక్రమం నిమిత్తం భూ సేకరణ అంశంలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ప్రతి నెల సివిల్ రైట్స్ డే తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. మండల సర్వేయర్లు ప్రైవేట్ భూములలో సర్వే కొరకు ఏదైనా దరఖాస్తు రాగానే, సంబంధితలతో ఎఫ్ లైన్ దరఖాస్తు ఫీజు చెల్లించిన పిదప నిర్ణీత కాలంలోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. బదిలీ అయిన వీఆర్వోలను వెంటనే (నేడే) రిలీవ్ చేయాలని తాసిల్దారులకు సూచించారు. బదిలీ అయిన ప్రదేశంలో విఆర్వోలు విధుల్లో చేరాలి. విధుల్లో చేరని వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ.ఆయా అంశాల్లో తాసిల్దార్లు తమ పరిధిలో సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలి. వారి పరిధిలో లేని అంశాలను ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం సర్కులర్ జారీ చేసిందని, ఈ మేరకు నిబంధనలను అవగాహన కల్పించుకొని మండల వారీగా పారదర్శకంగా విచారణ చేసి, సివిస్డిటి, డీఎస్ఓ లతో సంప్రదించి రేషన్ కార్డులు జారీ చేయాల్సిన జాబితాను రూపొందించాలని పేర్కొన్నారు.సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి, సర్వే శాఖ జిల్లా అధికారి భరత్ కుమార్, డీఎస్ఓ, తాసిల్దార్లు, డీటీలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు, వీఆర్వో, వీఆర్ఏలు, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## చదువుకుంటున్న చిన్నారిని ఇబ్బంది పెడుతున్న తెలియని బంధువులు



రైల్వే కోడూర్ జనసముద్రం, న్యూస్ అక్టోబర్ 23.

ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, ముక్కా వారి పల్లి క్రాస్ రోడ్డు నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో అప్పారావు సర్కిల్, కాశీనగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమంలో చిన్నారి మహాలక్ష్మి గత రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి చదువుకుంటూ వసతి పొందుతున్నది. ఆ చిన్నారికి తల్లి తండ్రి ఎవరు లేని కారణంగా ఇక్కడ వసతి పొందుతూ ఉన్నది. 23-10-2024 వ తేదీన ఎవరో తెలియని వారి బంధువులు వచ్చి పాపను మాయమాటల ద్వారా తీసుకెళ్లి వారు వెట్టి చాకిరి చేయించుకొనుటకు పాపకు ఏ ఆధారం చూపించకుండా వారు ఆశ్రమం లోకి వచ్చి పాఠశాలకు వెళుతున్న పాపను తీసుకువెళ్లి చెత్త కాగితాలు, బాటిల్స్ ఏరుకుంటూ పాప వారికి డబ్బును ప్రతిరోజు మద్యం సేవించుటకు సమకూర్చవలెను అని చిన్నారి పాప వారితో వెళుటకు నిరాకరిస్తున్నది. వారు పాపను గత రెండు సంవత్సరాల క్రితం చిత్రహింసలకు తల క్రిందకి కాళ్లు పైకి వేలాడే విధంగా కట్టేసి చిత్రహింసలు గురిచేస్తున్నందువల్ల పాప వారి బారి నుండి వారి నరక శాల నుండి విముక్తి పొంది పాఠశాలలో విద్యాభ్యాసం ఆశ్రమంలో వసతి నాకు చాలా బాగున్నది నన్ను అపహరించి తీసుకు వెళ్ళుటకు వారు మాయ మాటలతో ప్రత్యక్షమయ్యారని వారు చెర నుండి వారి నుండి నాకు రక్షణ కల్పిస్తూ నా చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా చదువు కొనసాగించుకొనుటకు అవకాశం కల్పించుటకు ప్రభుత్వ అధికారులు నన్ను అపహరించి మాయ మాటల ద్వారా తీసుకెళ్లాలని చూస్తున్న వారి పైన చర్యలు తీసుకోవాలని అని పాప చెబుతున్నది. సరియైన ఆధారాలతో పోలీసు వారి సహాయముతో చిన్నారి విద్యార్థి మహాలక్ష్మి తీసుకు వెళ్ళుటకు మేము అనుమతి ఇస్తాం లేదంటే అనుమతి ఇవ్వం అని జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ఒక ప్రకటనలో తెలిపారు.



## ముఖ్యమంత్రి ని కలిసిన మాజీ టీడీపీ యమ్ యల్ ఏ జితేంద్ర గౌడ్

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23 ( పామిడి )

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ ముఖ్యమంత్రి ని అమరావతి సచి వాల యం నందు, తనను మర్యాదపూర్వకంగా కలిశారు.





## ప్రజా సమస్యల పైన మంత్రులను కలిసిన అన్నమయ్య జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు

లక్కి రెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23

లక్కిరెడ్డిపల్లి మండలం బి ఎర్రగుడికి చెందిన అన్నమయ్య జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు తోపి రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి విజయవాడ నందు ఈరోజు విజయవాడలో ప్రజా సమస్యలపై మంత్రులతో కలిసిన అన్నమయ్య జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు తోపి రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రి జనార్ధన్ రెడ్డిని, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి ని కలిసి ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలు ఉద్యోగ ఉపాధి, త్రాగునీరు సమస్య వున్నా పల్లెలు రోడ్లు సరిగా లేని పల్లెల గురించి, ఇద్దరు మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్టు నవీన్ ఒక ప్రకటనలో తెలియజేశాడు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## మురుగునిటి సమస్య కి స్పందించిన ప్రభుత్వ అధికారులు

### - అభినందిస్తున్న జనసైనికులు, గ్రామ ప్రజలు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 ( పామిడి ) పామిడి పట్టణం నందు ఉన్నటువంటి నాలుగో వార్డులో గత కొన్ని రోజులుగా పేరుకుపోయిన ప్లాస్టిక్ డ్రైనేజీ కాలువలో ఉన్న మట్టిని పామిడి పట్టణ అధికారులు ఈ ఓ గోపాల్ సానిటరీ మేస్త్రి సురేష్ బాబు,సమస్య ను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకొని మురుగునిటి లోని ప్లాస్టిక్ మరియు మట్టిని జెసిబి సహాయంతో తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని నాలుగో వార్డ్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు దగ్గర ఉండి మట్టిని తొలగించే విధంగా అధికారులతో చర్చించడం, జరిగింది. నాలుగో వార్డు ,నక్కల రామాంజనేయులు, కుమారస్వామి, వీర ప్రతాప్, మురళి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## భగ్గుమన్న గుమ్మళ్లదొడ్డి
## కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్ష

ప్రధాన రహదారిపై బైఠాయించిన బాధితులు

గోకవరం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 23

గోకవరం మండలం, గుమ్మళ్ళదొడ్డిలో కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. కంపెనీకి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న స్థానిక మహిళలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలుపుతున్నారు. రాజమండ్రి భద్రాచలం ప్రధాన రహదారిపై బైటాయించి తమ సమస్యలను వివరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు. కంపెనీని ముట్టడించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. జిల్లా కలెక్టర్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కార మార్గాన్ని చూపాలన్నారు. పారిశ్రామిక వాడల్లో ఉండాల్సిన కంపెనీలను జనావాసాల మధ్య ఏ విధంగా నిర్మిస్తారాంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోపక్క ఆమరణ నిరాహారదీక్షకు గంట గంటకు జనాదరణ పెరుగుతుంది. జిల్లా నలుమూలల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు మద్దతు పెరుగుతుంది. ప్రధాన రహదారి పై బైటయించిన సమయంలో పోలీసులకు వ్యతిరేకంగా నిరసనలు హెూరెత్తయి.

## శ్రీ కండిగలమ్మ పోతురాజు
## స్వామివారినిదర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి



(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, అక్టోబర్ 23: ద్వారకా తిరుమల మండలంలో గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన. రామసింగవరం, జి కొత్తపల్లి, మొద్దులగూడెం ,సిహెచ్ పోతేపల్లి, కోడి గుడెం, కొమ్మర, రాళ్ల కుంట, దొరసానిపాడు, వెంకట కృష్ణా పురం, గుండుగోలనుగుంట గ్రామంలోపలు అభి వృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో పార్టీ నేతలతో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుపాల్గొన్నారు. ద్వార కాతిరు మండలం గుండుగోలనుగుంట గ్రామంలో వెల సిన శ్రీ కండిగలమ్మ పోతురాజు స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు మద్దిపాటి వెంకట్ రాజు మండల నాయకులు తో కలిసి నిర్వహించుకున్నారు అనంతరం శ్రీ కండిగలమ్మ పోతురాజు ఆలయ నిర్మాణ ధర్మకర్త చిలుకూరు ధర్మారావు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజ్ కి మండల నాయకులు లంక సత్యనారాయణ(సత్తు పండు) జనసేన పార్టీ ద్వారక తిరుమలమండల అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తికి, టిడిపి నేత.జబ్బ సత్యనారాయణకు,జనసేన టిడిపి బిజెపి కూటమి నేతలకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ కండిగులమ్మ పోతురాజు స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజ్ మండల నాయకులు స్వామి అమ్మవారిని దర్శించుకోవడం రానున్న రోజుల్లో మరిన్ని పదవులు మా నాయకుడిగా ఉన్న వెంకట్ రాజు స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో అందుకోవాలని చిలుకూరి ధర్మారావు అమ్మ వారినికోరారు



## బాధితుల వద్దకు కాలుష్యం నివారణ బోర్డ్ అధికారులు

గోకవరం. జన సముద్రం న్యూస్ అక్టోబర్ 23.

గుమ్మడిదొడ్డిలో నిర్వహిస్తున్న ఆమరణ నిరాహారదీక్షా శిబిరాన్ని కాలుష్య నివారణ బోర్డు అధికారులు సందర్శించారు. కంపెనీ వల్ల గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాము వచ్చామని , ఇక్కడ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి చేరవేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానికంగా ఎదుర్కొంటున్న జల, శబ్ద,వాయు కాలుష్యాల వివరాలను అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పలుమార్లు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరినప్పటికీ ఇవ్వకపోవడం పట్ల స్థానికులు వారిని ప్రశ్నించారు. జిల్లా కాలుష్య నివారణ బోర్డు ఇంజనీర్ రామచంద్ర రావు, జిల్లా ఇంచార్జ్ పరిశ్రమల అధికారి పి.ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ ధ్యేయం

### -అగలి మండలంలో పలు గ్రామాల్లో సిసి రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

అగలి ప్రతినిధి ,జన సముద్రం దినపత్రిక అక్టోబర్ 23,

సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం.అగళి మండలం రామనపల్లి, మరియు కసాపురం మరియు అగళి ఎస్సీ కాలనీ లో మరియు రామాపురం బీసీ కాలనీ పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మరియు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు , ఎంపీడీవో , ఉపాధి హామీ సిబ్బంది,కార్యదర్శులు, క్లస్టర్ ఇంఛార్జి లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు బిజెపి జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కళాశాలలో సైబర్ క్రైమ్స్, సైబర్ ఫ్రాడ్ లోన్స్ అవగాహన సదస్సులో ఎమ్మెస్ కే లక్ష్మీ సుజనా




(జనసముద్రంన్యూస్ గోపాలపురం నియోజకవర్గంప్రతినిధి) ద్వారకాతిరుమల ,అక్టోబర్ 23:

ద్వారక తిరుమలశ్రీ శ్రీనివాస జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ద్వారకాతిరుమల 2 జి ఎం ఎస్ కె లక్ష్మీ సుజనా విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ ఫ్రాడ్ లోన్ యాప్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. సైబర్ నేరాల్లో హ్యాకింగ్ నెట్లో అశ్లీల చిత్రాలు ప్రచురణలు, డేటా దొంగిలించడం, చూడడం, ఈ మెయిల్స్ తో బెదిరించడం, వంటివి ప్రస్తుతం ఉన్న అతిపెద్ద సమస్య. సైబర్ స్టాకింగ్ అనగా నేరస్థుడు తరచూ బులిటిన్లో చెడు మెసేజ్లు పోస్ట్ చేయడం, చాట్ రూమ్ లోనికి ప్రవేశించడం, బాధించడం, ఈ మెయిల్స్ ద్వారా బెదిరించడం, సైబర్ అస్లీలత, కంప్యూటర్ ఉపయోగించి ఉత్పత్తి చేయబడిన అశ్లీల పత్రికలు చిత్రాలు, ఫోటోలు ,ప్రసారం చేయడం ,డౌన్లోడ్ చేసుకోవడం, మార్ఫింగ్ ఏమాత్రం సంబంధంలేని వినియోగదారుడు అసలు చిత్రాన్ని ముఖ్యంగా మహిళల చిత్రాన్ని డౌన్లోడ్ చేసి దాన్ని అశ్లీలంగా లేదా పరువు నష్టం కలిగించే లాగా మార్పులు చేసి తిరిగి వివిధ వెబ్ సైట్లలో పోస్ట్ చేయడం, అప్లోడ్ చేయడం. ఈమెయిల్ స్పూఫింగ్, ఈమెయిల్ యొక్క మూలాన్ని తప్పుగా చూపించడం గురించి వివరించారు. మరియు ఆన్లైన్ ఫ్రాడ్ లోన్ యాప్స్ గురించి వివరిస్తూ ఆన్లైన్లో లోన్ తీసుకున్న వారి నుండి ఫ్రాడ్ లోన్ యాప్ వారు చాలా పెద్ద మొత్తంలో వడ్డీ కట్టించుకుంటారు. ఒకవేళ లోన్ అమౌంట్ తీసుకున్నవారు సకాలంలో తిరిగి చెల్లించ లేకపోతే భయంకరంగా మానసిక ఒత్తిడికి గురిచేస్తారు. అసలు ఫ్రాడ్ లోన్ యాప్స్ వారు ఆ సర్వర్స్ ఏ దేశం నుండి ఎక్కడ నుండి ఎవరు నడిపిస్తున్నారో తెలుసుకోవడం చాలా కష్టం. చాలామంది ఈ సమస్య నుండి బయటపడలేక ఎలా బయటపడాలో తెలియక మోసపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గూగుల్ ప్లే స్టోర్ నుండి లోన్ యాప్స్ ని ఇన్స్టాల్ చేసుకోవడం తేలిక. వీటిలో చాలా మటుకు లోన్స్ అన్ని మోసపూరితమైనవే. సరియైనవి మంచివి చాలా తక్కువ ఉన్నాయి. ఒక్కసారి యాప్ ఇన్స్టాల్ చేసిన తరువాత ఎంత అమౌంట్ ఇస్తారనేది వెంటనే చెప్పరు. ఇన్స్టాల్ చేసిన తర్వాత వారు మన ఫోన్ నెంబరు పర్సనల్ ఇన్ఫర్మేషన్ ను అనగా ఏం వర్క్ చేస్తున్నాము, ఎక్కడ వర్క్ చేస్తున్నాము, జీతం ఎంత, ఆధార్ కార్డు నెంబరు, పాన్ కార్డు నెంబరు, బ్యాంక్ అకౌంట్ నెంబరు, వీటి తో పాటు ఒక సెల్ఫీ తీసుకుంటారు. మరియు లోను తీసుకునే వారి యొక్క కెమెరా ఆక్సిస్, గ్యాలరీ యాక్సెస్, కాంటాక్ట్ నెంబర్స్ యాక్సెస్, ఇతర యాప్స్ కి పర్మిషన్ తీసుకుంటారు. ఎప్పుడైతే వీటన్నిటికీ పర్మిషన్ ఇచ్చామో మన మొబైల్ ఆపరేటింగ్ మొత్తం లోన్ ఇచ్చిన వారి చేతిలోకి మారిపోతుంది. ఇవి అన్ని ఇచ్చిన తర్వాత మాత్రమే వాళ్ళు ఇవ్వబోయే అమౌంట్ చూపిస్తారు. కొంతమంది ఆ అమౌంట్ మాకు సరిపోదు కనుక మాకు లోను వద్దు అని అమౌంట్ తీసుకోరు. అయినా కూడా వీరు బ్యాంక్ అకౌంట్ లోకి డబ్బు వేసేస్తారు. వేసినప్పటినుంచి ఒక వారం రోజులకి డబ్బులు తిరిగి కట్టమని రకరకాలుగా బెదిరించడం ఫోన్లు చేయడం చేస్తారు. వీళ్ళు చేసేవన్నీ ఇంటర్నెట్ కాల్స్. కనుక వాటిని బ్లాక్ చేయడం కుదరదు. ఒకవేళ బ్లాక్ చేసిన వేరే నెంబర్ నుండి ఫోన్ చేస్తారు. కొంతమంది వీరి బాధ తట్టుకోలేక వారు అడిగినంత అమౌంట్ తిరిగి కట్టేస్తారు. అయినా కూడా ఫ్రాడ్ లోన్స్ వారు వారి వేధింపులు ఆపరు. వేరే ఫ్రాడ్ లోను వాళ్లు బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు జమ చేస్తూనే ఉంటారు. కొంతమంది డబ్బు చెల్లించమని ముందుగా ఉంటారు. వారి యొక్క కాంటాక్ట్ నెంబర్స్ అందరికీ వీరి పేరున అశ్లీల చిత్రాలు, మాటలు అశ్లీల ప్రచురణలు, పంపడంతోపాటు వీరి యొక్క గౌరవాన్ని బంగపరిచే విధంగా వీరిని దొంగగాను రేపిస్టుగాను శాడిస్ట్ గాను భయంకరమైన రోగగ్రస్తుడిగాను ఇతని గురించి సందేశాన్ని వారికి పంపిస్తారు. లోన్ అమౌంట్ తీసుకున్న సదరు వ్యక్తి మొబైల్ స్విచ్ ఆఫ్ చేసి పెట్టుకున్నప్పటికీ సైబర్ నేరగాళ్ళు సందేశాలు పంపించడం ఆపరు. సైబర్ క్రైమ్స్ లో ముఖ్యమైనవి హ్యాకింగ్ ,సలామి ఎటాక్, మాల్వేర్, సాఫ్ట్వేర్ పైరసీ, ఫిషింగ్ అని చెప్పవచ్చును. దీని బారిన పడిన బాధితులు వెంటనే తమ సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓ గారికి కానీ సైబర్ పోలీస్ స్టేషన్ లో గాని కంప్లైంట్ ఇవ్వాలి. ఇటువంటి నేరాలకు ఎస్పీ మరియు ఆ పై స్థాయి అధికారులు పర్యవేక్షణ అధికారిగా ఉంటారు కోర్టు నందు సాధారణ విచారణ పద్ధతి గానే ఉంటుంది ఎవరైనా ఈ తరహా నేరాలకు పాల్పడితే వారికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆక్ట్ 2000 ప్రకారం సెక్షన్ 43 మరియు సెక్షన్ 65,66,67,70,72,74 ప్రకారం రెండు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారు. అంతేకాకుండా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న.. "ఆర్ అండ్ బి" వారు.

### గుంతలు తప్పించబోయి ఇనోవాని ఢీ కొట్టిన ఎలక్ట్రికల్ ఆర్టీసీ బస్సు..!!

### సుచిత్ర, వాసవి, ప్రేమ్, దుర్మరణం

### ఎన్నో తూర్లు విన్న మించిన, వార్తల్లో వచ్చిన.. "దున్నపోతు మీద వాన కురిసినట్టే"... వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి వారు








అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 23 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలం మైసూర్ వారి పల్లి గ్రామపంచాయతీ మామిడికాయలు యాడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది, కర్నూలు నుంచి తిరుపతికి వెళుతున్న ఇనోవా కార్ని తిరుపతి నుంచి కడపకు వెళుతున్న ఎలక్ట్రికల్ బస్సు గుంతలు తప్పించబోయి ఇనోవాను ఢీకొట్టడం జరిగినది, ఇనోవా లో ఉన్నటువంటి ప్రయాణికులు రాజేశ్వరి, లలితమ్మ, ఉపేంద్ర, మహేష్, వీరికి తీవ్ర గాయాలతో రైల్వే కోడూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి చికిత్స కోసం తరలించడం జరిగినది మిగిలిన ముగ్గురు సుచిత్ర, వాసవి, రావూరి ప్రేమ్ తీవ్ర గాయాలతో రక్తస్రావం అవుతుండగా వీరిని తిరుపతి అమర హాస్పిటల్ కి తరలించడం వీరు అక్కడ మరణించడం జరిగినది, ఈ విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు సిఐ బృందం హటావుటేనా సంఘటన స్థలానికి చేరుకొని. ట్రాఫిక్ ని క్లియర్ చేయడం జరిగినది..వివరాల్లోకి వెళితే నేషనల్ హైవే 716 రోడ్డు పూర్తిగా వర్షాలకి గుంతల మయం కావడంతో ఈ విధంగా యాక్సిడెంట్లు అవుతున్నాయి, "ఆర్ అండ్ బి" వాళు ్ళ మాత్రం ఎన్ని తూర్లు విన్న మించిన న్యూస్ పేపర్లో లో వేసిన, పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.. మాకేంటి ఎవరు ఎట్లా పోతే ఏంటి.. నెల నెల మా జీతాలు మాకు వస్తున్నాయి మమ్ములను అడిగేవాడు ఎవరు... అనే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని ప్రమాద స్థలంలో ఉన్న స్థానికులు చెప్పుకొచ్చారు, ప్రభుత్వం వారి పైన ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేసి చూడాల మరి. ఇకనైనా ప్రభుత్వం వారు నేషనల్ హైవే రోడ్లు ను గుంతలమయం లేకుండా పనులు త్వరగా పూర్తి చేస్తారని ప్రజలు కోరుతున్నారు.. మిగిలిన వివరాలు తెలియాల్సి ఉంది



## ఘనంగా దాసరి
## జన్మదిన వేడుకలు జన్మదిన వేడుకలు

### - గజమాలతో సత్కరించిన అభిమానులు

చిగురుమామిడి :అక్టోబర్ 23 ,(జన సముద్రం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత 47వ పుట్టినరోజు వేడుకలు బుధవారం రియల్టర్ తాళ్ళ సదానందం ఆధ్వర్యంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని సుందరగిరి గ్రామ అంబేద్కర్ విగ్రహం వద్ద అభిమానుల మధ్య దాసరి ప్రవీణ్ నేతకు,బారి గజమాలలతొ, శాలువాలతో సత్కరించి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ప్రజలకు కరోనా సమయంలో, ఆపదల సమయంలో కానీ ఏ సమస్య వచ్చిన ముందు వరుసలో దాసరి ప్రవీణ్ నేత ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపించేశారు అనంతరం బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి గ్రామశాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్, బొమ్మనపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య, బిసీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడి చంద్రమౌళి, నాయకులు బండోజు సదానందచారి, పిట్టల తిరుపతి, మిడివెళ్ళి వెంకటయ్య, వంతడ్పుల శ్యామ్ కుమార్, బండారుపెల్లి ఆంజనేయ గౌడ్, బొమ్మ కుమార్, శారాసి రాజేష్ యాదవ్, మామిడి రాజయ్య, ఎనగందుల ఎల్లయ్య, సుంకరి వెంకటయ్య, గందె రమేష్, పెసరి శ్రీనివాస్, వంతడ్పుల బిక్షపతి, రాజస్థాన్ మునీష్ తదితరులు పాల్గొన్నారు






## ప్రపంచ సినీ ఇండస్ట్రీకి ఆణిముత్యం మా ప్రభాస్ రాజు

### – 45వ పుట్టినరోజు జరుపుకున.. మా బుజ్జిగాడు, డార్లింగ్ ప్రభాస్ అంటున్న అభిమానులు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 23 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఉప్పలపాటి వెంకట సూర్యనారాయణ ప్రభాస్ రాజు 45వ పుట్టినరోజు అంగరంగ వైభవంగా అభిమానులు క్షత్రియులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ప్రభాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి 45 కేజీల కేకులు కట్ చేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ప్రభాస్ అభిమానులు టపాకాయలు బాణా సంచులు పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు, అంతేకాక హాలీవుడ్ , బాలీవుడ్, టాలీవుడ్, ఏలుతున్న మన తెలుగు హీరో ప్రభాస్, ఇండస్ట్రీని షేక్ చేయడంలో ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు అన్నిటిని బ్రేక్ చేయడంలోను తానే చాటి... అతని సినిమాలు రికార్డులను అతనే బ్రేక్ చేయడంలో అతనికి చాటి ఎవరూ లేరు అంటూ ఆనందాలతో చిందులు వేసిన అభిమానులు.. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన గూడూరు సుబ్రహ్మణ్యం రాజు, సంగరాజు మహేశ్వర రాజు, మాధవరం పోడు వంశీ మరి కొంతమంది అభిమానులు..






## చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వలన రోగాలు దరి చేరవు.

### - సార్డ్స్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ టీ. లక్ష్మి

జన సముద్రం న్యూస్ పుల్లల చెరువు అక్టోబర్ 23 ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డెటాల్ బనేగా స్వస్తి ఇండియా(%ణదీ×%)కార్యక్రమంలో భాగంగా గ్రామాలయ మరియు సార్డ్స్ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ టీ లక్ష్మి గారి ఆధ్వర్యంలో విద్యార్థునీలకు డెటాల్ హ్యాండ్ వాషింగ్ క్యాంపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థిని లు ప్రతిరోజు భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలని అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు పిల్లలకి డెటాల్ సబ్బులు అందించడం జరిగింది మరియు సర్టిఫికెట్ కూడ పొందడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ లిల్లి ప్రకాశ వాణి, ఉపాధ్యానీయులు, మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.



## చలో మాలల ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ

జనసముద్రం అక్టోబర్ 23: డిండి నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో అక్టోబర్ 27 న నాగర్ కర్నూల్ లో జరిగే చలో మాలల ఆత్మగౌరవ బహిరంగ సభ పోస్టర్ ను బుధవారం విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి అచ్చంపేట డివిజన్ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ డివిజన్ అధ్యక్షులు పాత్కుల శ్రీశైలం,సలహాదారు బిసమల ఆనంద్,ఉపాధ్యక్షులు ఉమ్మడి నిరంజన్ ముఖ్య అర్థితులుగా హాజరై విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అవుట మల్లేష్,అవుట అంకల్,బోయిని శ్యామ్,నీరటి శంకర్,నీరటి బాలరాజు,అవుట చేన్నయ్య, అవుట శేఖర్,అవుట శీను, అవుట అర్జున్,అవుట పరమేష్, ఎర్ర అరుణ్ పాల్గొన్నారు.



## దళితుల పేరు ఎత్తే అర్హత జగన్ కు లేదు : సాతులూరి కుమార్

జనసముద్రంన్యూస్ అక్టోబర్23, మాచర్ల.మాజీ సిఎం జగన్మోహన్రెడ్డి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చనిపోయిన సహన కుటుంబ సభ్యులను పరామర్శించి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవనడం చాలా హాస్యాస్పదంగా ఉందని పల్నాడు జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాతులూరి కుమార్ బుధవారం అన్నారు. గత ప్రభుత్వంలో పులివెందులలో దళిత మహిళ నాగమ్మను, రేపల్లె రైల్వేస్టేషన్ లో మహిళ పై అత్యాచారం, డాక్టర్ సుధాకర్ నీ నిర్ధాక్షిణ్యంగా చంపినపుడు దళితులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.



## ఘనంగా ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు

లక్కిరెడ్డిపల్లి రిపోర్ట్ రాయచోటి నియోజకవర్గం జన సముద్రంన్యూస్ అక్టోబర్ 23:- లక్కిడి పల్లి మండలంలోని కోనంపేటలో ఘనంగా ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు నిర్వ హించారు .వేడుకల్లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ప్రభాస్ ఫాన్స్ అసోసియేషన్ జిల్లాధ్య క్షుడు మంగళం శీను, మండలాధ్యక్షుడు మదన్మోహన్ మరియు మండల ఉపాధ్యక్షుడు సం దీప్ మరియు మండల కన్వీనర్ ముబారక్ (పేట్లే) పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో రామాంజనేయులు రెడ్డి, మహేష్ ప్రభాస్ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం పై అవగాహన

అగలి ప్రతినిధి, జనసముద్రం దినపత్రిక , అక్టోబర్ 23మండలంలోని కోడిపల్లి మరియు రాగేలింగ హళ్లి గ్రామ రైతు సేవా కేంద్రాలలో ఈరోజు మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ గారు తెలుపుతూ రబీ లో రైతులు. ఎవరైతే పంటలు సాగు చేయదలచిన పంటలు వేస్తారో వారు మీ మీ రైతు సేవా కేంద్రాల్లో అధికారులతో నమోదు చేయించుకోవాలని తెలిపారు అలాగే రైతూ సోదరులు బయట ఎరువుల దుకాణం నందు ప్రభుత్వం నిర్ధారించిన ధరకు మాత్రమే కొనుగోలు చేయాలని ఎరువుల దుకాణాలలో ఎవరైనా ఎక్కువ ధరకు ఎరువులు అమ్మితే మండల వ్యవసాయ అధికారి కి గానీ సదరు రైతు సేవా అధికారికి గానీ తెలపాలని తెలిపారు రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉంచుతామని తెలిపారు ప్రకృతి వ్యవసాయం వైపు రైతులందరూ ఆశక్తి చూపాలని రసాయనక ఎరువుల వినియోగం తగ్గిస్తూ సేంద్రీయ విధానాన్ని అవలంబించాలని తద్వారా మంచి పంటలు పండుతాయని రసాయనిక ఎరువులు పూర్తిగా తగ్గించి నాణ్యమైన పంటను పొందటానికి ఈ సేంద్రియ విధానం ఎంతో మేలు చేస్తుందని జడ్.పి.ఎన్.ఎఫ్ వారి ద్వారా రెండు యూనిట్లు అనగా ఇనగలూరు మధుడి ఉన్నాయని తెలపడం జరిగింది అలాగే అలాగే పశుసంవర్ధక శాఖ వారు రైతులకు పశువులకు ఇన్సూరెన్స్ ఉందని అలాగే డ్రిప్ రిజిస్ట్రేషన్ గురించి వివరించటం జరిగింది, ఆర్ బి ఐ కౌన్సిలర్ వారు వారి సేవల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్ర మంకిసర్పంచ్,ప్రజాప్రతినిధులు, రైతులు మిత్రులు జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది



## కెమెరాకు చిక్కిన చిరుత బోనుకు చిక్కలేదు ఫారెస్ట్ అధికారి కుమార్ వెల్లడి





(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లాగోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ఎం నాగులపల్లి, అక్టోబర్ 23: ద్వారక తిరుమల మండలం, ఎం నాగులపల్లి పరిసరాల ప్రాంతాల్లో గత మూడు రోజుల నుండిచిరుత పులి సంచరిస్తుందని . స్థానిక గ్రామస్తులు ఒకరిద్దరూ చూశారని సమాచారం ఫారెస్ట్ అధికారులు, పోలీసు వారు అప్రమతమై గ్రామ ప్రజలను భయాం దోళనకు గురి కాకుండా మొదటిగా ద్వారకా తిరుమల మండలం నాగులపల్లి ఆంజనేయ నగరం గ్రామంలో మైక్ అనౌన్స్మెంట్ ద్వారా తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. మూడు రోజుల నుంచి ప్రజలను పులి నుండి రక్షించే ఫారెస్ట్ అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ వారుచిరుత సంచరిస్తున్న ప్రాంతాల్లో పాద వేలిముద్రలను సేకరించి సీక్రెట్ కెమెరాలు ను అమర్చదంతో ఎట్టకెళ్ళకు కెమెరాకు చిక్కింది.సీసీ కెమెరా ఆధారంగాచిరుతపులిగా ఉన్నట్లు గుర్తించారు జిల్లాఫారెస్ట్ అధికారులుకి సహకరిస్తూ పోలీసు యంత్రాంగం పులిని పట్టుకొనడానికి బోన్లు అందాలమ్మ గుడి సమీపంలో ఫ్లైస్ బ్రిక్క్ ఫ్యాక్టరీ వద్ద. ఆంజనేయ నగరం . ప్రస్తుత పులి తిరిగి ప్రదేశం పంగిడిగూడెం.పరిసర ప్రాంతాల్లో బోన్లు సీసీ కెమెరాలుఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు జిల్లా అడవిశాఖ అధికారి కుమార్ మాట్లాడుతూ నిర్ధారణ అయిన చిరుత పులికోసం ముమ్మర గాలింపు చేపట్టామని రెండు మూడు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టామని పులి ప్రస్తుతానికి కెమెరాకి మాత్రమే చిక్కిందనిపులిబోనుకు చిక్కింది వదంతులు అవస్థమనీ నమ్మవద్దని ద్వారకాతి మండలం పంగిడిగూడెం. ఆంజనేయ నగరం. ఎం నాగులపల్లి పంచాయతీ పరిసర ప్రాంత ప్రజలుఅందరూ అప్రమత్తంగా ఉండాలని నిర్మానుష్య ప్రాంతానికి వెళ్ళినప్పుడు గుంపులుగా వెళ్ళమని తెలిపారు.

## వాజ్పేయి నగర్ పాత కోర్టు స్థలంలో మల్కాజ్గిరి ఆర్డిఓ ఆఫీస్ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ.

### - మల్కాజ్గిరి నియోజకవర్గం ఎంపీ, ఎమ్మెల్యే మరియు 137 డివిజన్ వినాయక నగర్ కార్పొరేటర్ దృష్టి సారించాలి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 23:

137 డివిజన్ వినాయక నగర్ పరిధిలోని ప్రభుత్వ స్థలమైన సర్వే నంబర్ 278 వాజ్పేయి నగర్ కాలనీలో గత ఏడు సంవత్సరాల నుంచి ఇప్పటిదాకా నిరుపయోగంగా రెండెకరాల పాత కోర్ట్ స్థలం ఉన్న విషయం అందరికీ తెలిసిన విషయమే. ఖాళీ స్థలం అయిపోవడంతో కొంతమంది గంజాయి, మందు బాబులకు నిత్యపండుగగా రోజు మందు సేవించడం గంజాయి తాగటం జరుగుతున్నదని, పోలీసు వాహనం రాగానే పారిపోతున్నారని కాలనీ వాసులు తెలియజేశారు. అంతేకాకుండా పక్కనే ఉన్న జూనియర్ మరియు డిగ్రీ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులను ఈవ్ టీజింగ్ చేయటం జరుగుతుందని విద్యార్థులు తెలియజేస్తు న్నారు. గత ఏడు సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ప్రభుత్వ భూమి ఉన్న దానిని ప్రభుత్వ ఉపయోగించుకోకపోవడం బాధాకరమని ప్రజలు తెలియజేశారు. సర్వే నంబర్ 278లో రెండు ఎకరాల స్థలంలో స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, గత 15 సంవత్సరాల నుంచి వాయుపురి లోని అద్దె భవనంలో మల్కాజ్గిరి రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కొనసాగటం, ఇప్పుడైనా నిరుపయోగంగా పడి ఉన్న రెండు ఎకరాల స్థలంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేసిన ఎడల ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందని ప్రభుత్వ రెవెన్యూ కూడా మిగులుతుందని తద్వారా రిజిస్ట్రేషన్ కార్యాలయం, మండల తాసిల్దార్, హెచ్ఎమ్డబ్ల్యూఎస్, నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉంటుందని కావున దీనిపై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, మల్కాజ్గిరి ఆర్ డి ఓ మరియు ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి మల్కాజ్గిరి ఆర్డీవో కార్యాలయం నిర్మాణం చేసే విధంగా చూడాలని స్థానికులు మరియు ప్రజలు తెలియజేశారు. అదేవిధంగా మల్కాజ్గిరి మండల తహసిల్దార్ వెంటనే ఈ యొక్క నిరుపయోగ రెండు ఎకరాల ప్రభుత్వ స్థలానికి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని తద్వారా అల్లరి ముఖాల బెడద కాలనీ వాసులకు విద్యార్థిని విద్యార్థులకు ఉండదని వారు తెలియజేశారు.




## పోలీసు విధుల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగిఉండాలి

అక్టోబర్ 23 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) ఎస్ఐ బి యాదయ్య అన్నారు...చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసుల విధుల పట్ల అవగాహన కార్యక్రమం బుధవారం చింతపల్లి పోలీస్ స్టేషన్లో నిర్వహించారు ఈ సందర్భంగా చింతపల్లి ఎస్సై బి యాదయ్య మాట్లాడుతూ పోలీసుల విధి నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలు మోసాలు పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎక్కడ జరిగిన పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని వివరాలు చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు రామవత్ లక్ష్మి,ఉపాధ్యాయులు డి. సుందరయ్య, వి. వెంకటయ్య, ఎల్.వినోద్ ,ఎల్.కృష్ణయ్య, పి. రవి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## సాయం కోసం ఎదురుచూపు.




జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 23: రెక్కాడితే డొక్కాడని పరిస్థితులలో ఆరోగ్య సమస్యలు జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తున్నాయి.అలాంటి సంఘటనే హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన కొలిపాక సమ్మయ్య కుటుంబానికి జరిగింది .వివరాలలోకి....వెళ్తే పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన కొలిపాక సమ్మయ్య మొలంగూర్ గ్రామంలో నివసిస్తున్నాడు ఇతనికి ఇద్దరు కుమారులు ప్రశాంత్ ,అజయ్ సమ్మయ్య మొలంగూరు గ్రామంలోని ఒక ప్రైవేట్ సీడ్ కంపెనీలో గుమస్తాగా పనిచేస్తున్నాడు.రోజు వలె పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన క్రమంలో అనుకోకుండా ఉదయం తన భార్య లేపే క్రమంలో స్పందన లేకపోయేసరికి హుటాహుటిన హన్మకొండలోని ఎస్ఎస్ఆర్ ఆసుపత్రికి తీసుకువెళ్లిన క్రమంలో డాక్టర్లు పరీక్షించి తనకి మెదడులో రక్తం గడ్డ కట్టిందని ఆపరేషన్ కి చాలా డబ్బులు అవసరం అవుతాయని చెప్పారు.ఈ క్రమంలో దాదాపు ఇప్పటికీ అక్షరాల తొమ్మిది లక్షలు ఖర్చు అయినాయి ఇంకా మా దగ్గర స్తోమత లేక దాతల కోసం ఎదురుచూస్తున్నాం.దయ తలచి మా నాన్నని బ్రతికించగలరని చేతులు జోడించి వేడుకుంటున్నాం.దాతలు ఫోన్ పే ద్వారా ,గాని గూగుల్ పే ద్వారా గాని పంపగలరు...ఫోన్ పే నెంబర్: కొలిపాక ప్రశాంత్ 970 4550 975 కొలిపాక అజయ్ 9000146828



## కవ్వాల్ అభయారణ్యంలో అక్రమ ఇసుక దందా

### ఇసుక బ్రిక్స్ పేర్లతో అక్రమ నిల్వ ఉంచి బయట జిల్లాలకు తరలింపు

### పట్టించుకోని రెవెన్యూ, ఆటవి, మైనింగ్, అధికారులు

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 23

ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలంలో కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ పరిధిలో పలు గ్రామాలలో ఇటిక బ్రిక్స్ పేర్లతో ఇసుకను అక్రమ రవాణా గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. ఇటుకల బ్రిక్స్ కు ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా అటవీ ప్రాంతం ఉంది అక్రమంగా ఇసుక తరలించి ఇటుక బ్రిక్స్ వద్ద కుప్పలుగా పోసి ఉంది. జన్నారం మండలంలోని గల ఇంధన్ పల్లి గ్రామం నుండి జన్నారం వరకు జాతీయ రహదారి గుండా సుమారుగా 30 ఇటుక బ్రిక్స్ ఉన్నాయి వాటికి సరిపడా ఇసుకను బ్రిక్స్ యజమానులు ఎక్కడినుండి తీసుకొని వస్తున్నారు, మండల ఏ అధికారి పర్మిషన్ లెటర్ ద్వారానా లేక అటవీ శాఖల అధికారుల పర్మిషన్ తోటి తీసుకొస్తున్న అన్న విషయం ఇప్పటికీ తెలియకపోవడం గమనార్ధం. ఇటుకల బ్రిక్స్ వద్దకు కుప్పలుగా ఇసుక తరలిస్తున్నా అటవీ అధికారులు పట్టించకపోవడం జరుగుతలేదు. ఇప్పుడైనా అధికారులు స్పందించి వాటికి సరిపడా ఇసుక ఎక్కడి నుండి వస్తుందో తెలుసుకొని అక్రమ ఇసుక తరలించి కుప్పలుగా ఉన్న దానిని ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు, పర్మిషన్ లేని ఇసుకను సీజ్ చేయాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని మగ్దుంపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మట్ట గోపికృష్ణ – శిరీష గౌడ్ ల ఎంగేజ్మెంట్ భువనగిరిలోని దివ్య ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ ఎంగేజ్మెంట్ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో తాజా మాజా బీబీనగర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,మాజీ సర్పంచ్ వగ్గు పాండు,పిసుక లక్ష్మీనారాయణ,పంజాల సతీష్ గౌడ్,బానోత్ నరేందర్ నాయక్,జక్కినగేష్,కొంతం భాస్కర్ గౌడ్,ఎర్ర శేఖర్ రెడ్డి,శెట్టి నరేష్ యాదవ్,వెంకట్ నరసింహ,బాల్ నరసింహ,మట్ట శీను,మట్ట పాండు,సంచు అశోక్,వంశి గౌడ్ పాల్గొన్నారు.



## ప్రెస్ అకాడమీ చైర్మన్ ని కలిసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్

### దీపావళి తర్వాత ముఖ్యమంత్రితో సమావేశం

### నివేషణ స్థలాల సమస్య పరిష్కరిస్తానని హామీ

కరీంనగర్ జనసముద్రం న్యూస్: హుజురాబాద్ జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను ముఖ్యమంత్రితో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ప్రెస్ అకాడమీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆయన నివేశన స్థలాలపై స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో- కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణలు మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని గత ప్రభుత్వాన్ని ఒప్పించి పట్టాలు పొంది ఇళ్ల నిర్మాణం కూడా పూర్తి చేశామన్నారు. కేసీ క్యాంపులో జర్నలిస్టులకు కేటాయించిన స్థలానికి ఈఎన్ సి ఇప్పించాల్సిందిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై స్పందించిన ఆయన కూడా దీపావళి అనంతరం ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యుడు పోతురాజు సంపత్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సన్న వడ్లకు క్వింటాలకు 500 బోనస్ ఇవ్వాలి

### -యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ డిమాండ్



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:- తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సన్న వడ్లకు క్వింటాల్ కు 500/ బోనస్ హామీని నిలబెట్టుకోవాలి అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఉమ్మడి నల్లగొండ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని భారీ ప్రకటనలు చేసి సబ్ కమిటీలు వేసి, రేషన్ కార్డుల జారిపై చర్చించి భేటీ అనంతరం ఉత్తమ్, పొంగులేటి ప్రకటనలు చేశారు రైతులు అడుగుతున్నారు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ ఎప్పుడు ఇస్తారని రైతుల కు సమాధానం చెప్పగలరా..! వారికి చెప్పాల్సిన అవసరం మీకు ఉందని డిమాండ్ చేశారు. యాదాద్రి బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## భారతీయ జనతా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర ఆధ్వర్యంలో నిరసన.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆడపిల్లలకు రక్షణ కరువైంది...భువనగిరి పట్టణంలోఈనెల 14వ తారీకు ఏదైతే బాలసదనలో పది సంవత్సరాల అభం శుభం తెలియని పసిపాపపై లైంగిక వేధింపులకు పాల్పడిన వెంకటరెడ్డి అనే వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, అదేవిధంగా కార్యక్రమం పేరుతో సమయం దాటిపోయిన తర్వాత కూడా సాయంత్రం 7:30 నిమిషాలకు బాల సదన్ లోకి అనుమతి ఇచ్చిన అధికారులను వెంటనే శిక్షించాలని డిసిపిఓ సైదులు యొక్క సర్వీస్ రిమూవల్ చేయాలని భారతీయ జనతా మహిళా మోర్చా తరపున మాధురి డిమాండ్ చేశారు.. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని మాధురి చంద్ర ఎద్దేవ చేశారు.. 14 వ తారీకు సంఘటన జరిగితే 20వ తారీకు వరకు ఎందుకు కేసు ఫైల్ చేయలేదని మాధురి చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఉదయం బాలసదన్ లో విసిట్ అనంతరం మహిళ నాయకులు మరియు విద్యార్థినులతో పెద్ద ఎత్తున స్థానిక ప్రిన్స్ కార్నర్ వద్ద నిరసన తెలిపారు.. డిసిపిఓను సస్పెండ్ కంటే సర్వీస్ రిమూవల్ చేయాలని,మరియు బాలసదన్ లో వాచ్మెన్ నియమించాలని సీసీ కెమెరాలను అమర్చాలని, డిమాండ్ చేశారు.. యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళలకు భరోసాగా భారతీయ జనతా మహిళా మోర్చా ఉంటుందని మాధురి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగురాని, శ్రావణి, భువనగిరి పట్టణ అధ్యక్షురాలు యంజాల మల్లికా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్కాకుల మాధవి కార్యదర్శి మందుల లక్ష్మి బూర్గు లాస్య, మండల అధ్యక్షురాలు బూరుగు మౌనిక, మహిళ మండల అధ్యక్షులు అనిత యువమోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నరేష్, మంగు నరసింహ, రాళ్ళబండి కృష్ణ చారి, కె.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగ



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:గ్రామాల్లో పేద ప్రజలకు, వృద్ధులకు రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ,రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు హనుమంతుకే జంటకే అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం బుధవారం భువనగిరిలోని హోటల్ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న హనుమంతు పేజెండకే మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని విస్తృతంగా పెంచి మరిన్ని సేవలు గ్రామీణులకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ భువనగిరి జిల్లా శాఖ రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో రాష్ట్రంలో ముందు ఉండడం అభినందనీయమన్నారు. నేటి యువత స్వచ్ఛంద సేవలు వైపు, రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకార అందిస్తానని కలెక్టర్ వివరించారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న రెడ్ క్రాస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ,సీఈవో ప్రొఫెసర్ ఏ శ్రీరాములు మాట్లాడుతూ యువత ముందుకొచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, రెడ్ క్రాస్ ఒక అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అని ఇందులో పని చేయడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ విస్తృతమైన సేవా కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోనే ముందు ఉండటం అభినందనీయమని తెలిపారు మరిన్ని సేవా కార్యక్రమాలతో మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు గ్రామాలలో విస్తృతమైన సేవా కార్యక్రమాలు చేసేందుకు నడుం బిగించాలని అన్నారు. అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమైనమని ఈ సేవలను ఇంకా విస్తృతం చేసి గ్రామస్థాయి చేరువ చేయాలన్నారు. అన్ని మండలాల్లో రెడ్క్రాస్ కమిటీలను వేయాలని సభ్యత్వాన్ని మరింతగా పెంచాలని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు జిల్లా కేంద్రంలో భవనం నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించడంలో తమ పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముందు జాతీయ జెండాను రెడ్ క్రాస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ప్రొఫెసర్ ఏ శ్రీరాములు , జాతీయ జెండాను జిల్లా చైర్మన్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా వైస్ చైర్మన్ రెడ్డి బాలాజీ నివేదికను చదివి వినిపించారు జిల్లాలో విస్తృత సేవ కార్యక్రమాలు చేపట్టడంలో సహకరించిన ప్రతినిధులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.కొత్తగా సభ్యులుగా చేరిన వారికి కలెక్టర్, అదనపు కలెక్టర్ గుర్తింపు పత్రాలను అందజేశారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలపై రాచకొండ ట్రాఫిక్ ఏఎస్ఐ సోమనాథ్ వీడియో చిత్రాల ద్వారా, సి ఆర్ పి పై డాక్టర్ విజయకుమార్ అవగాహన కల్పించారు. సమావేశంలో రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ మహేందర్ రెడ్డి జిల్లా కోశాధికారి డి అంజయ్య ,డివిజన్ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి ,జిల్లా డైరెక్టర్లు హమీద్ పాషా, జె అంజయ్య ,కే ప్రభాకర్ రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి ,శంకర్ రెడ్డి ,కే వెంకటేష్ ,ఎండి ఖలీల్ ,ఎం రమేష్, ఎస్ ఎన్ చారి, ,ప్రతినిధులు రామ్ రెడ్డి ,ఎస్పీ ఉపేందర్, స్పందన డాక్టర్ జయశ్రీ ,లావణ్య ,కవిత ,వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ పిలుపు



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23 ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం కవ్వాల గ్రామ పంచాయతీ డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాల నేతకాని మహర్ ఉప కులాల సమావేశం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ దళిత గిరిజన బహుజనులు ఒక్కటై రాజ్యాధికారానికి దగ్గర అవుతున్న సమయంలో విచ్ఛిన్నం చేయడానికి పంజాబ్ కాంగ్రెస్ పార్టీ 1975 లో వర్గీకరణ తెచ్చి కలిసి ఉన్న కులాల మధ్య చిచ్చు పెట్టీ గద్దెనెక్కిన పార్టీ దేశంలో మొట్టమొదటిది పంజాబ్ లో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి మోసం చేసింది ఎన్నికలలో ఒడగొట్టింది కూడా కాంగ్రెస్ పార్టీ ఆని అన్నారుతరువాత ఉమ్మడి తెలంగాణ ఆంధ్రలో తెలుగు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మెజర్టిగా ఉన్నారని టిడిపి చంద్రబాబు నాయుడు ఇక్కడ వర్గీకరణ చేసి కలిసి ఉన్న దళిత కులాలను విడగొట్టి గద్దెనెక్కి మన పై స్వారీ చేసిండు మన మధ్యలో చిచ్చు పెట్టీ కార్పొరేషన్ కు కేటాయించిన నిధులు ఖర్చు చేయకుండా ఆ నిధులను మళ్లించి ఉన్నత కులాలకు వాడుకున్నారు చోట మోట మన దళిత నాయకులు వారు ఇచ్చే ఎంగిలి మెతుకులకు గడ్డం వివేక్ వెంకటస్వామి దుర్గం చిన్నయ్య బార్లకుంట వెంకటేష్ నేత కుటుంబం లాంటి వారు ఆశపడి వారు మాత్రమే లాబా పడ్డారుమిగత వారు రోడ్లమీద పడ్డారువీరి ద్వారా దళిత కుటుంబాలు లాభ పడ్డాయ అంటే అదికూడా లేదు బాబాసాహెబ్ అంబేద్కర్ కష్టపడి రాజ్యాంగాన్ని రాసి ఓటక్కు కలిపిస్తే మూడు శాతం ఉన్నవాడు రాజ్యాంగాన్ని చదివి కొచ్చున్ పేపర్ వల్లే తయారు చేసి వల్లే రాసుకొని రాజులు అవుతే మన వాళ్ళు రాసిన గ్రంథాలను పట్టుకొని మనం రోడ్లమీద ఎగురుతున్నం మన ఉద్యోగాలు ఏమైనాయి మన రాజ్యాధికారం ఏమైనది ఆని అన్నారు మనకు రాజ్యాధికారం కొరకు ఇచ్చిన ఓటును అమ్ముకొని జండాలు పట్టుకొని జై అణుడు తప్ప మనకు మనం వేసుకొని రాజులుగా ఉండలేమా ఆని గవ్వల శ్రీకాంత్ అన్నారుఇప్పటికైన రాజ్యాధికారం కొరకు బిసి ఎస్సీ ఎస్టీ లు ఒక్కటై కొట్లాడాలని రాజులం కావాలని అన్నారుఅనంతరం కవ్వాల గ్రామ కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపినారుగ్రామ కమిటీ అధ్యక్షులుగా నీలం రాజన్న ఉపాధ్యక్షులుగా అల్తాటి రాజన్న ప్రధాన కార్యదర్శిగా కండ్లె దుబ్బాయ్య కోశాధికారిగా కుర్మ శంకర్ ప్రచార కార్యదర్శిగా జాడి శ్రీకాంత్, కాల్వ సాగర్ సహాయ కార్యదర్శిగా కండ్లె సతీష్, తుడుం గంగారం తుడుం హన్మండ్లు గౌరవ సలహాదారులుగా అల్తాటి నర్సయ్య, కండ్లె రాయాలింగు, తుడు%శీ% రాయలింగు (జేసిబి) కాల్వ ఇందుర్, జాడి లింగన్న అల్తాటి గంగన్న మరియు 50 మంది కమిటీ సభ్యులుగా పెట్టినట్లు తెలిపినారు భవిష్యత్ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ఇంటికి ఇద్దరు కదిలి రావాలని మన పిల్లల భవిష్యత్ ను కాపాడుకోవాలని గవ్వల శ్రీకాంత్ పిలుపునిచ్చారు





## విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి.

### -ఎస్సీ డీ డీ రవీందర్ రెడ్డి.

జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట: అక్టోబర్ 23:విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల చదువుల పట్ల వార్డెన్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా దళిత అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పట్టణం లోని ప్రభుత్వ బాలుర ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలతో పాటు బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని విద్యార్థులను వాకబు చేశారు. అదే విధంగా ఎవరైనా జ్వరం, ఇతర అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు సమయానికి చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నారా? అని వివరాలు రాబట్టారు. వసతి గృహాల్లో చెత్త చెదారం లేకుండా పరిశుభ్రతను పాటించాలన్నారు. కిచెన్, డైనింగ్ హల్, ఇతర పరిసరాల ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వసతి గృహాల్లో పలు రిజిస్టర్స్ ను తనిఖీ చేశారు. ముఖ్యంగా వచ్చే ఏడాది పరీక్షలను దృష్టిలో పెట్టుకుని వసతి గృహ సంక్షేమాది కారులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఉత్తీర్ణత శాతం పెరిగేలా విధులు నిర్వహించా లన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో వారికి ఏమైనా సమస్యలు న్నాయా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో డీ డీ వెంట వసతి గృహ సంక్షేమాధికారి కిషోర్, రాజు, సునీత, సిబ్బంది ఉన్నారు.



## నర్సరీ ప్లాంట్ ను పరిశీలించిన ఎంపీడీఓ కుసుమ.మాధురి

జనసముద్రం: ప్రతినిధి పి శ్రీనివాస్

ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీలో గల నర్సరీ ప్లాంట్ ను బుధవారం ఎంపీడీఓ కుసుమ.మాధురి సందర్శించి పరిశీలించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారం మొక్కలు హరితహారం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు ఉండాలని పంచా యతీ కార్యదర్శి కి సూచించారు. నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని, నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నిటిని తొలగించి మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మొక్కలను సంరక్షించితే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు. మొక్కలను పెంచడం వలన అవి చెడువాయువును ఆకర్షించి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏ.ఈ వాగ్దేవి పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్. విజయ్ రాథోడ్ పాల్గొన్నారు



## భీమారం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

జన సముద్రం న్యూస్ భీమారం: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా చట్టాలు ఆయుధాలపై అవగాహన కోసం పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు భీమారం ఎస్సై కే శ్వేత తెలిపారు పోలీస్ సిబ్బంది విద్యార్థులకు ఆయుధాలలో ఆటోమెటికల్ సెమీ ఆటోమేటికల్ ఆయుధాలు ఉంటాయని తెలిపారు రైఫిల్ కార్బన్ పిస్తోల్ ఏకే 47 303 రైఫిల్9 ఎం ఎం కార్బన్ మెటల్ డిటెక్టర్ బాంబు డిస్పోజర్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టం పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు పోలీస్ రికార్డులు ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో భీమారం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం 24,అక్టోబర్,2024

# కుటుంబాలను పరామర్శించిన భూఖ్య జాన్సన్ నాయక్



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23
ఖానాపూర్ మండలంలోని గ్రామాలకు చెందిన కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ ఖానాపూర్ మండలము లోని బిర్సంది గ్రామానికి చెందిన పిలి పోషమల్లు గారి తల్లి పెద్దమ్మ గారు,కొండవేని రాజు గారి తండ్రి భీమన్న మరియు, కుఛాన్ పెల్లి లచ్చన్న గారి తల్లి నర్సావ్వ అలాగే బిర్ణాంది తండా కి చెందిన భూక్య శేఖర్ యాక్సిడెంట్ లో చనిపోయారన్న విషయం తెలిసిన బి ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారు ఈరోజు వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించి అండగా ఉంటానని అన్నారం అనంతరం రంగపెట్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పురంశెట్టి భూమేష్ గారి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, వారి వెంట తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి సెంటర్లో పోషక ఆహారంపై ప్రైమరీ స్కూలు హై స్కూల్ మధ్యాహ్నం భోజనం విస్తృత తనిఖీలు





(డోర్నకల్ డివిజన్)జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23 మోదుగుల గూడెం గ్రామంలోని గ్రామ స్పెషల్ ఆఫీసర్ మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని భాగంగా అంగన్వాడి సెంటర్లో పిల్లల పోషక ఆహారంపై అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకు న్నారు. అలాగే ప్రైమరీ స్కూలు హై స్కూల్ మధ్యాహ్నం భోజనం పై ఆరా తీసి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్కూల్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను తనిఖీలు నిర్వహించారు. చిన్న చిన్న గుంతలను సమానంగా చేసుకోవాలని అలాగే పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని స్కూలు సిబ్బందికి స్పెషలాఫీసర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ చారి,కార్యదర్శి రాజు గ్రామ కారోబార్ ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి







యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.23,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం మక్తఅనంతారం,వెంకిర్యాల, పల్లెగూడెం,రుద్రావెల్లి,రాఘవపురం,గూడూరు,జైనపల్లి,కొండమడుగు,నెమరగొముల గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్లు వాకిటి సంజీవరెడ్డి,సంకూరి నాగరాజు,చింతలశ్రీనివాస్‌రెడ్డి,బద్దంఅంజిరెడ్డి,కె.కృష్ణారెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెలిమి శ్యామ్ మరియు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందచేత జాడి వెంకటేశ్వర్లు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23
గంగారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణభివృద్ధి, గ్రామీణనీటి సరఫరా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క అదేశం తో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బచ్చల బిక్షం తండ్రి బాలయ్య గ్రామం పందెం కి ముఖ్యమంత్రి సహాయానిధి 52500 /- రూపాయల చెక్కును అందించినారు. ఈ కార్యక్రమంలో గంగారం మండలం మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, ప్రధాన కార్యదర్శి రాధారపు కొమరయ్య జోగా రాహుల్, కొండూరి ప్రకాష్, బచ్చల రాజేష్, ఆర్ కొమరయ్య తదితరులు కార్యక్రమములో పాల్గొన్నారు ,

# ఎమ్మెల్యే కుంభంను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా
అక్టోబర్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ భువనగిరి పాలకవర్గంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గానికి సమన్యాయం చేసినందుకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బీబీనగర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్.రానున్న రోజులలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు తగు న్యాయం చేస్తూ స్థానిక ఎన్నికలలో భాగస్వామ్యం కల్పింపజేస్తూ కాంగ్రెస్ పార్టీకి ముందు నుండి వెన్నంటి ఉండి రే అనకా పగలనక కష్టపడిన కార్యకర్తలను గుర్తించి తగిన అవకాశాలు కల్పించండి అని తాళ్ల శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యేని కోరారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్న ఎమ్మెల్యేని కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎండి.అస్గర్ అలీ,మల్లేష్ యాదవ్,తాళ్ల ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పది రూపాయల నాణాలతో బిజినెస్ లు నిర్వహించుకోవచ్చు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23
మహబూబాబాద్ పట్టణ పరిధిలో రిజర్వ్‌బ్యాంక్ నుండి పదిరూపాయల నాణాలపై వస్తున్న రూమర్లను ఎవరు నమ్మొద్దు అంటూ వాటితో ఆర్థిక లావాదేవీలుఏచోటనైనానిర్వహించవచ్చునని ఉదాహరణకు టీ,టిఫిన్ సెంటర్, భోజన శాలలో, వివిధ కిరాణా వ్యాపార సంస్థలలో మరియు రవాణా బస్ మరియు ఆటోలలో రైలు ప్రయాణాల్లో కూడా పది రూపాయల నాణెం చెల్లుతుందని మహబూబాబాద్ నెహ్రూ సెంటర్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ ఏ బంగారు రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# వెటర్నరీ సైన్స్ లో సీటు పొందిన విద్యార్థినికి సన్మానం



కరీంనగర్(జనసముద్రం న్యూస్):
తేది:23.10.2024 రోజున స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం అలుగునూర్ నందు ఇంటర్మీడియట్ పూర్తి చేసి వెటర్నరీ సైన్స్ లో సీటు పొందిన కుమారి ఆస్మాను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అభినందించి సన్మానించారు. మారుమూల గ్రామం నిరుపేద కుటుంబం నుండి వచ్చిన విద్యార్థిని వెటర్నరీ సీటు నేరుగా పొందడం పట్ల కళాశాల బృందం తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు ఈ అభినందన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్ సూపరిండెంట్ శ్రీనివాస్ మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థినికి అభినందనలు తెలిపారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందచేసిన అధ్యక్షులు



మహబూబాబాద్ జిల్లా
జనసముద్రం న్యూస్ రిపోర్టర్
గంగారం మండలం అక్టోబర్ 23 బుధవారం రోజున తెలంగాణ రాష్ట్రపంచాయతిరాజ్.గ్రామీణా భివృద్ధి .స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు గంగారం మండలంలోని పందెం గ్రామానికి చెందిన బచ్చల భిక్షం తండ్రి బాలయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదల అయిన 52500 రూపాయల చెక్కును గంగారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మరియు మండల పార్టీ ఆధ్వర్యంలో బచ్చల భిక్షం కు అందచేసారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా పార్టి ఎల్లవేళలా అండగా ఉండి కాపాడుకుంటుందని చెప్పారు.ఇందులో భాగంగానే పేదరికంగా ఉన్న బచ్చలి భిక్షం అనారోగ్యం పాలయి హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకున్న ఇతనికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగారం మండల తాజా మాజీ ఎంపీపీ సువర్నపాక సరోజన జగ్గారావు.ప్రధాన కార్యదర్శి రాధారపు కొమరయ్య జోగ రాహుల్.ప్రకాష్ రాజేష్ తదితులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మురలీ నాయక్

## మానుకోట అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించండి..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23
రోడ్లు, భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని మంగళవారం మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ హైద్రాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశాడు.
ఈసందర్భంగానియోజకవర్గఅభివృద్ధిపై పలు అంశాల ను చర్చించారు. ఎమ్మెల్యే వేంట మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి లు ఉన్నారు.

# అనారోగ్యంతో చనిపోయిన ఉప్తల రవి కుటుంబానికి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన పీఎంకే ఫౌండేషన్



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 23:)
జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన ఉప్తల రవి 35 సంవత్సరాలువ్యక్తి బుధవారంరోజున అనారోగ్యంతోచనిపోయారు.
విషయం తెలుసుకున్న పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతుడు రవి కుటుంబానికి దహన సంస్కారాలకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ ,గిరవేణ రాజయ్య యాదవ్ ,కడవెరుగు సంపత్ ,తాటిగంటి వీరస్వామి, తాటిగంటి ఐలయ్య ,గిరవేన గణేష్, గండి రంజిత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు అందుకొన్న బండిరాజుల శంకర్



యాదాద్రి భువనగిరి జిల్లా
అక్టోబర్.23,భువనగిరి నియోజకవర్గ
ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ ఆలేరు టౌన్:-
"తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్" హైదరాబాద్ వారు ప్రకటించిన "మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024"ను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కవి,రచయిత,విద్యావేత్త శ్రీ రామకృష్ణ విద్యాలయం కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ బండిరాజుల శంకర్ కు ప్రదానం చేశారు.హైదరాబాద్,బొగ్గుల కుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో జరిగిన మహాత్మాగాంధీ జయంతి ముగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న విధాన పరిషత్తు డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్,గౌరవ అతిథులుగా పాల్గొన్న ఎం.ఎల్.సి.బొగ్గారపు దయానంద్,బిసి కమీషన్ చైర్మన్ శ్రీ గోపిశెట్టి నిరంజన్,హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ బి.చంద్ర కుమార్,సుప్రీంకోర్టు న్యాయవాది డి.ఎల్.పాండు,సంస్థ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ్,కార్యక్రమ సమన్వయకర్త డా.రవితేజ తదితరుల చేతుల మీదుగా అవార్డు అందచేశారు.
ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు,ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు, అభిమానులు,రచయితలు,కవులు,కళాకారులు,రాజకీయ నాయకులు,విద్యార్థి సంఘ నాయకులు,జర్నలిస్టులు తదితరులు బండిరాజుల శంకర్ కు శుభాకాంక్షలు తెలుపుతూ మరెన్నో ఇలాంటి అవార్డులు పొందాలని కోరుకున్నారు.

# పోలీస్ విది విధానాల, పోలీస్ స్టేషన్ పనితిరు,మరియు ఆయుధాలు, బాంబు స్క్వాడ్ పరికరాల పై ఓపెన్ హౌస్.



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23
మహబూబాబాద్ జిల్లా పరిధిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలో భాగంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాలతో మహబూబాబాద్ జిల్లా అన్ని పోలీస్ స్టేషన్లలో అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ స్టేషన్ ఆవరణలో లో ఓపెన్ హౌస్ కార్యక్రమం లాంఛనంగా నిర్వహించారు
మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లొ నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మహబూబాబాద్జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపిఎస్ హాజరయ్యారు.
మహబూబాబాద్ టౌన్ పరిధిలో ఉన్న ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 300 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో అర్మడ్ ఫోర్స్ నుండి వచ్చిన అధికారులు సిబ్బంది స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు.
పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9 ఎంఎం పిస్తాల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మరియు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది.

# తుంగతుర్తి నూతన ఎస్సై ని ఘనంగా సన్మానించిన దళిత సంఘం శ్రేణులు



తుంగతుర్తి అక్టోబర్ 23 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రుద్ర క్రాంతి కుమార్ ను పోలీస్ స్టేషన్లో మండల దళిత నాయకులు బుధవారం శాలువతో ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైనవని, ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయపరంగా కృషి చేయాలని ఎస్సైని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, జిల్లా నాయకులు దాసరి శ్రీను, పోలేపాక రామచంద్రు, కలకోట్ల మల్లేష్, ఇరుగు సైదులు, బొంకురి నాగయ్య, మాచర్ల అనిల్ క్యాస్ట్రో, మిరియాల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు అనాధ ఆశ్రమంలో అన్నదానం





జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24(హుజూర్నగర్ ఆర్ సి రిపోర్టర్ అల్వాలా రవికుమార్)
హుజూర్నగర్ కేంద్రంలోని శ్రీనగర్ కాలనిలోవున్నాజిప్సీఅనాధ శరణాలయంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు అల్వాల రవికుమార్ రాధా వారి పెద్ద కుమారుడుఅల్వాలసాయి తేజ్ పుట్టినరోజు సందర్భంగా అనాధ అశ్రమంలో అనాధ పిల్లలకు భోజనం ఏర్పాటు కార్యక్రమం నిర్వహించడం జరిగింది

# ఎమ్మెల్యే జారేకు పి ఆర్ఓలు నియామకం



జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు అధికారికంగా ఇద్దరు పి ఆర్వోలు నియమించింది. అశ్వరావుపేట మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన పాకిరం ధనేష్. దమ్మపేట మండలం లచ్చాపురంగ్రామానికిచెందిన కొవ్వలి వినోద్ కుమార్. నియమితులయ్యారు. గత ఎన్నికల సమయం నుంచి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు వీరు వ్యక్తిగత సహాయకులుగాఉంటూ వచ్చారు.
తమకు అవకాశమిచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

**- పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి**
**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23

మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు, జిల్లా కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ, సమావేశం జరిగింది, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ – ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (12) మందికి రూపాయలు–41, 26,216/– లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 03, మందికి రూపాయలు –8,47,615/– లక్షలు, మొత్తం 49,లక్షల 73వేల 831/– రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (15) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపమన్నారు,





కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పిఎం విశ్వకర్మ, టీ ప్రైడ్,తదితరసౌకర్యాలద్వారాజిల్లాలోనియువతీ,య ువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు,

పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు,

యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు,

భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లో ప్రజలకు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు,

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ,ఎస్సీడీసీఎల్ ఎస్ఈ నరేష్, బీసీ వెల్ఫేర్ఆఫీసర్నరసింహస్వామి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, టీపిఓ సాయిరాం,ఎస్టీ, ఎస్సి,సంక్షేమశాఖల అధికారులు, ఆర్డీవో సాయి చరణ్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి డిండి చేయూత టీం ఆర్థిక సాయం

జనసముద్రం అక్టోబర్ 23: డిండి :

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో “డిండి యువత చేయూత” అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో కొందరు టీం ఏర్పాటు చేసి,గత కొంతకాలంగా మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు.మండల కేంద్రానికి చెందిన మహ్మద్ హమీద్ మంగళవారం మరణించడం జరిగింది.

ఈ సందర్భంగా చేయూత టీం సభ్యులైనటువంటి పున్న దినేష్,బాదమోని శ్రీనివాస్ గౌడ్,ఏ.టి కృష్ణ,జబ్బు శ్రీశైలం,నూకంవెంకటేష్పున్నలక్ష్మణ్,గుర్రం రాకేష్,అబ్దుల్ ఖయ్యుమ్,కొంపల్లి వేణుగోపాల్,కొర్ర మధు,దుబ్బ రవి,గుర్రం శేఖర్ మునగపాటి శ్రీను,బికుమాండ్ల రంగయ్య,నూకం అంజనేయులు,బొల్లే శైలెష్,పులిగిల్ల



శ్రీపతిరావు,ముమ్మడిరమేష్,సింగజోగిశివశంకర్(కరెంట్), మాడిసెట్టి సత్యం( ఎస్సై),మాధవ్ గౌడ్ ల ఆర్థిక సహకారంతో టీం సభ్యులు మంగళవారం హమీద్ మృతదేహాన్నిసందర్శించి నివాళులార్పించారు.

తదనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,10,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఎజెండా

## వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది:-ఎమ్మెల్యే మందుల శామ్యూల్

తుంగతుర్తి అక్టోబర్ 23 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పేదలఅభివృద్ధికోరేదికాంగ్రెస్ప్రభుత్వమనితుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ అన్నారు.

బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆలివ్ తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన39బ్యాటరీట్రైసైకిల్స్ను వికలాంగులకు అందజేశారు.

అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మందుల శామ్యూల్ మాట్లాడుతూ...ల

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక రకాల పథకాలను నిరుద్యోగులు యువతీ యువకులు వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 6 గ్యారంటీల పథకాలు తప్పనిసరిగా ప్రతి కుటుంబానికి చేరువయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ మండలంలో ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధికి కృషి



చేస్తానని తెలిపారు. కరివిరాల కొత్తగూడెంలోని సర్వేనెంబర్ 10 లో ఉన్న 17 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎమ్మెల్యే రానున్న రోజుల్లో 17 వేల మెట్రిక్ టన్నుల గోదావరి నిర్మించనునట్లు తెలిపారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ తో పాటు ఐటిఐ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం మూసి ప్రక్షాళనకు 25 వేల కోట్లు నిధులను మంజూరు చేసినట్లు చెప్తున్నా బీఆర్ఎస్ నాయకులు అట్టి నిధులను ఏం చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళనల చేసే క్రమంలో ఏ పేద కుటుంబాన్ని రోడ్డున పడేసే వ్యక్తి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాదన్నారు. మన నియోజకవర్గానికి 3500ఇందిరా ఇండ్లు మంజూరు అవుతున్నాయని, అసలు గూడులేని నిరుపేదలను గుర్తించి వారికి వర్తింపచేసేలాచూస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో....... ఎంపీడీవో శేషు కుమార్, తహసిల్దార్ కి దయానందం, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సిడిపిఓ శ్రీజ, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, అంగన్వాడి సూపర్వైజర్ అనురాధ, పోషన అభయాన్ కోఆర్డినేటర్ శివ శంకర్, ఎఫ్ ఆర్ ఓ వినోద్, ఐసిపిఎస్ లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల బివెంకన్న,పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, దాసరి శీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్, మిట్ట గడుపుల అనూక్, కలకోట్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిని కలిసి రజకుల ఎస్సీ అంశాన్ని వివరించిన గోపి రజక



**- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**
**- రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేసిన ఉల్లెంగల యాదగిరి.**

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 23)
హుజురాబాద్.

హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మెమోరండం అందజేసిన నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్జాతీయఉపాధ్యక్షులుఉల్లెంగలయాదగిరి,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక వారు మాట్లాడుతూ...తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో రజకుల సంక్షేమంతో పాటు ఎస్సీ అంశాన్ని స్పీకర్ మధుసూదనా చారి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రాన్ని పంపాలని సూచించారు.కావున నేడు వారే ముఖ్యమంత్రి కాబట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే రేవంత్ రెడ్డి అన్న మాటలను సహకారం చేసినవారు అవుతారని అన్నారు.అంతే కాకుండా రజక సంక్షేమ పథకాలు కోసం పెద్దపీట వేసి కులవృత్తిదారులను ఆదుకోవాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కోరుతూ వారికి వినతిపత్రం అందజేశారు.అందుకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 23) హుజురాబాద్

రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ,ముందుకు సాగాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక గారు అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిదిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మునిసిపల్ చైర్ పర్సన్ గందే రాధిక గారు, మునిసిపల్ కమీషనర్ ఎస్. సమ్మయ్య గారు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ గందే రాధిక గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కోటి మహిళలు కోటీశ్వరులు అనే కార్యక్రమం ఏర్పాటు చేసిందని, అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కింద వెంకటేశ్వర సమాఖ్యలోని శ్రీ సాయి సంఘ సభ్యులు గ్రూప్ గా ఏర్పాటు అయి శ్రీ సాయి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగినది.క్యాంటీన్ వంటి గ్రూప్ యూనిట్లు,ఇండివిజ్యువల్ యూనిట్ లను ఏర్పాటు చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదుగలని, ఇతరులకు



ఉపాధి కల్పించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తోట రాజేంద్రప్రసాద్,తొగరు సదానందం, ముక్క రమేష్,కల్లేపల్లి రమాదేవి, మారేపల్లి సుశీల,కేశిరెడ్డి లావణ్య, మెప్మా డిఎంసి శ్రీవాణి గారు, ఇంచార్జి టిఎంసి మల్లీశ్వరి గారు, స్త్రీనిధి RM మదార్ గారు, మేనేజర్ అనిల్ గారు, సీఎల్ ఆర్పీలు రమ, స్వరూప, ఆర్పీలు, పట్టణ సమాఖ్య OB లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# గూడూరు కేంద్రంలో శివాలయం ప్రక్కనగల గౌడ కమ్యూనిటీ హాల్ నందు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర

## ఉపాధ్యక్షులు పెదకాసు కుమారస్వామి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి బీసీ నాయకత్వపెంపుదల,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీ వర్గాలకు జరిగే నష్టాల గూర్చి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఇట్టి సమావేశానికి బిసి రాజ్యాధికారసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్,జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ల విష్ణు, ఉమ్మడి వరంగల్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు జూలూరి రమేష్,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి చాగంటి మంజుల, ఉమ్మడి వరంగల్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు ఏరుకొండ హైమావతి,జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సమగ్ర కులగణన చేపట్టాలని, తద్వారా జనాభా దామాషా ప్రకారం “మేమెంతో మాకంత రిజర్వేషన్లు” డిమాండ్ చేస్తూ, కేంద్ర ప్రభుత్వం అహంకారంతో తీసుకువచ్చిన ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ వల్ల బిసి సబ్బండవర్గాల విద్యార్థులకు జరిగిన నష్టం గూర్చి



ధ్వజమెత్తారు ఈడబ్ల్యూఎస్ వళ్ళ బిసి విద్యార్థులకు భవిష్యతులో పెను ప్రమాదం వాటిల్లబోతున్నాదని, రద్దు చేసేవిధంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు, జీవో 29 ని పూర్తిగా బహిర్గతం చేయాలని, గ్రూప్ 1 పరీక్షలు రాసిన విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకొని బిసి విద్యార్థులకు తగిన న్యాయం రిసర్వేషన్ ప్రకారం కల్పించాలని డిమాండ్ చేస్తూలేనియెడలపెద్ద ఎత్తున ఉద్యమిస్తామని,త్వరలో రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ వర్గాల నుండి కచ్చితంగా నాయకత్వాన్ని గెలిపించుకొని రానున్న అసెంబ్లీ,పార్లమెంటులకు పెద్ద మొత్తంలో బీసీ నాయకులను పంపించే విధంగా కుల పెద్దలు, బీసీ సంసంఘ నాయకులు, మేధావులు,విద్యార్థులు, నిరుద్యోగులు, యువతి యువకులు పాటుపడాలని వ్యాఖ్యనించారు, ఈ సమావేశంలో రజక సంఘం అధ్యక్షులు తమ్మల్ల యాకయ్య,ముదిరాజు సంఘం అధ్యక్షులు పాండవుల మల్లయ్య,కురుమ సంఘం అధ్యక్షులు మండల ఉపేందర్,నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పగిలిడిపాల మల్లయ్య, యాదవ సంఘం అధ్యక్షులు చిర్రబోయిన కుమార్,గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి ముంజాల వీరస్వామి, గౌడ సంఘం మండల అధ్యక్షులు పానుగంటి వీరస్వామి, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు గుర్రపుయాకాంబ్రం, బిసి నాయకులు ఇతర కులసంఘాల ప్రజలు పాల్గొన్నారు..

# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు





**-పోలీసు అమరవీరుల సంస్మరనార్థం రక్తదాన కార్యక్రమం.**
**-రక్తదానం చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్.**

జనసముద్రం న్యూస్(అక్టోబర్ 23) హుజురాబాద్

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.కమీషనరేట్ లోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు కమీషనరేట్ శిక్షణ కేంద్రంలోని శిక్షణ కానిస్టేబుళ్లు సైతం ఇందులో పాల్గొన్నారన్నారు. దాదాపు 200 మంది రక్తదానం చేసారని తెలిపారు.సేకరించిన రక్తాన్ని కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అందిస్తున్నామన్నారు.పోలీసులతో పాటు ప్రజలు కూడా వచ్చి స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చుని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (శాంతి భద్రతలు) ఎ. లక్ష్మీనారాయణ,అడిషనల్ డీసీపీ (ఏ ఆర్) అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి,నరేందర్,వెంకటరమణ, కమిషనరేట్ లోని ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్,విజయకుమార్,జాన్ రెడ్డి, స్వామి,ప్రకాష్గౌడ్,రిజర్వుఇన్స్పెక్టర్లు రజినీకాంత్,కుమార స్వామి,జానీమియా,శ్రీధర్రెడ్డిమరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య మరియు సాంఘిక సంక్షేమానికి చేసిన సేవలకు గుర్తింపు

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23:

. జి యల్ . ప్రీతి ఒక అంకితమైన విద్యావేత్త మరియు విద్యావేత్త, మేనేజ్మెంట్ మరియు కామర్స్లో డ్యూయల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను కలిగి ఉన్నారు. ఆమె ప్రస్తుతం విద్యలో మాస్టర్స్తో పాటు కామర్స్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్డి) చదువుతోంది. తన కెరీర్ మొత్తంలో, ఆమె ప్రిన్సిపాల్, హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ (HOD), అకడమిక్ కౌన్సెలర్, సీనియర్ లెక్చరర్ మరియు రీసెర్చ్ స్కాలర్ వంటి వివిధ కీలక పాత్రలలో సేవ చేయడం ద్వారా విద్యా రంగానికి గణనీయమైన కృషి చేసింది.

ప్రీతి విద్యార్థులకు కౌన్సెలింగ్ చేయడం, ఒత్తిడిని అధిగమించడంలో సహాయం చేయడం మరియు ఉన్నత విద్యను అభ్యసించడంలో వారికి మార్గనిర్దేశం చేయడంలో చురుకుగా పాల్గొంటుంది. ఆమె వారి పిల్లల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరించిన సంతాన నైపుణ్యాలను అందించడం ద్వారా తల్లిదండ్రులకు



తన మద్దతును అందిస్తుంది. రీసెర్చ్ స్కాలర్గా, ఆమె తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థలలో ఒత్తిడిని తగ్గించడానికి మరియు ఉత్పాదకతను పెంచడానికి వ్యూహాలను అన్వేషించడంపై దృష్టి సారించింది.

విద్య మరియు సాంఘిక సంక్షేమానికి ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా, NHRSJC2358270



National Human Rights & Social Justice Commission
Social Justice for Every Human
(Regd. No.-1021) A Non-Profitable & Non-Political Org. "Regd Under Indian Trust Act 1882 of Govt. of NCT of Delhi"

Dr. Mahtab Ray
National President & Founder

Date:-15/10/2024
Membership No:-NHRSJC/TG/2358270

NOMINATION ORDER

G L Preethi you have been nominated as State Joint Secretary Women's wing, Telangana of National Human Rights & Social Justice Commission (Regd.) Organization Delhi, for the period of One year. We congratulate you, It is certain that you would create Awareness to the Society, Youths, Child, Students, Workers, Employees, Women and General Public regarding their Rights. And also it is assured responsibility that you would take vigorous and dynamic steps to motivate and mobilize the NHRSJC.

I am conveying my best Wishes to you and looking forward for your Sincere Social Work.

Note: - If we find any illegal activities you will be terminated from the post.
Recommendation: - State Committee Telangana.

To
G L Preethi
H.NO: 1-10-1/219/139, Reddy Colony Road No-1
Chakripuram X Roads Kushaiguda Ecil
Telangana-500062

Dr. Mahtab Ray
National Presidant

Head Office- 278-A,1st Floor, Main Road Okhla,Jamia Nagar, New Delhi - 110025
Ph.No.-011-41636077/9999934095, E-mail: nhrsjc@gmail.com, www.nhrsjc.org

ఎన్రోల్మెంట్ నంబర్తో అక్టోబర్ 14, 2024న జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ కమిషన్ కింద రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హోదాతో ఆమెను సత్కరించారు.

# ఎంపీడీవో సమీక్ష సమావేశం

జనసముద్రం న్యూస్ భీమారం:

భీమారం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజున ఎంపీడీవో మధుసూదన్ ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల వారీగా ఉపాధి హామీ పనులు గుర్తింపు నర్సరీల ఏర్పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సతీష్ రెడ్డి మిషన్ భగీరథ డి ఈ విద్యాసాగర్ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

అక్టోబర్ 23 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మందకృష్ణ మాదిగా పిలుపు మేరకు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణయ్య మాదిగ ఆధ్వర్యంలో, చింతపల్లి మండలంలోనూతనకమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా, కొడుదుటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా నల్ల కాశయ్య, కార్యదర్శిగా ఎర్ర కిరణ్, సహాయ కార్యదర్శిగా కొడుదుటి జంగయ్య, రామకృష్ణ, ఎన్నికయ్యారు.. అలాగే ఎమ్మార్పీఎస్ దేవరకొండ ఇంచార్జిగా ఆరెకంటి యాదగిరి, & ఎమ్మెస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జిగా నల్ల శ్రీకాంత్ గారు,ఎన్నికైనారు.



ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైల మాదిగ, శ్రీనివాస్ మాదిగ, నాగార్జున మాదిగ, మరియు ఆరెకంటి యాదయ్య, మాసం పెద్దయ్య,బావాండ్లపల్లి చెన్నయ్య,ఆరెకంటి జంగయ్య, ఇరిగి శేఖర్,నల్ల శంకర్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుదర్శన్ నాయుడు దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన: రామిరెడ్డి





జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24
(హుజూర్నగర్ ఆర్సి రిపోర్టర్ అల్వాల రవికుమార్)
హుజూర్నగర్ నియోజకవర్గంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామిరెడ్డి మరియు ఎన్ఎస్ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కౌండిన్య ఫంక్షన్ హాల్ లో ఘనంగా డాక్టర్ సుదర్శన్నాయుడు మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి ఫోటోకి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సుదర్శన్ నాయుడు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని హుజూర్నగర్ప్రజలుఒక గొప్ప డాక్టర్ని కోల్పోయినందుకు చాలా విచారకరమని ప్రగడ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కుక్కడపు బాలకృష్ణ సీనియర్ అడ్వకేట్ రవికుమార్ సిహెచ్ యాదగిరి జక్కుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## ముళ్ళ పొదల తొలగింపు

జనసముద్రం న్యూస్ భీమారం,అక్టోబర్ 24:
భీమారం మండల కేంద్రం నుండి కొత్తపల్లి వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి పై రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారాయి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాంగ్రెస్ నాయకులు మంతెన సమ్మయ్య అనపర్తి రమేష్ ఆరెపల్లి గ్రామ (ప్రత్యేక అధికారి) భీమారం మండలం తహసిల్దార్ సదానందం దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే ట్రాక్టర్ తో రోడ్డు కిరువైపులా పిచ్చి మొక్కలను తొలగించారు ఈ సందర్భంగా సమస్యను వెంటనే స్పందించి పరిష్కరించిన భీమారం తహసిల్దార్ సదానందం కు నాయకులు ప్రజలు



కృతజ్ఞతలు తెలిపారు

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### 5గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




చిగురుమామిడి(జనసముద్రం న్యూస్ ప్రతినిధి):
రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని,ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని తహసిల్దార్ ముద్దసానిరమేష్,ఎంపీడీవో కాజా మొయినుద్దీన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డిలు తెలిపారు.
మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంముదిమాణిక్యం,పిచుపల్లి,లంబాడిపల్లె,గాగిరెడ్డి పల్లి,రేకొండ గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ రమేష్,ఎంపీడీవో కాజా మొయినుద్దీన్ ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన వడ్లనుతీసుకొచ్చిప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఏ గ్రేడ్ వరిధాన్యం ధర 2320,సాధారణ వడ్లకు 2300,సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలనినిర్వాకులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి రమ్యశ్రీ,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,నాయకులు చిట్టుమల్ల రవీందర్,మాజీ ఎంపీటీసీలు చీల లక్ష్మారెడ్డి,రవీందర్ రెడ్డి, నాయకులు కలవల రాజేశ్వర్ రెడ్డి,కిష్టారెడ్డి,పీచుమల్లారెడ్డి,మంద శ్రీనివాస్,కుతుబుద్దీన్, పచ్చిమట్ల జగన్,గట్టు ప్రశాంత్,ఎండి రసూల్, బోయిని గణేష్, గ్రామపంచాయతీలో కార్యదర్శులు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కీసర మండలంలోని చీర్యాల లో గల గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న గ్రూప్ – 1 పరీక్ష నిర్వహణను బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 23:
కీసర మండలంలోని చీర్యాల లో గల గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న గ్రూప్ – 1 పరీక్ష నిర్వహణను బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. పరీక్ష ప్రశాంతంగా జరుగుతుందా, సిసి కెమెరాలు పని చేస్తున్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష గదులలో తిరిగి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ పర్యటనలో కాలేజీ ప్రిన్సిపల్ సూసర్ల ఉదయ కుమార్, ఎగ్జామ్స్ కంట్రోలర్ దేవయ్య, కీసర ఎంఆర్ఓ అశోక్ కుమార్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కలలను సాకారం చేసిన గోచికొండ శ్రీరాములు

### బెనారస్ హిందూ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఎంపికైన తెలంగాణ పద్మశాలి బిడ్డ

జనసముద్రం న్యూస్ (హుజురాబాద్ అక్టోబర్23 ) న్యూస్ తెలంగాణలో యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు వెల్లువలా వస్తున్నాయి. వాటిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కొన్ని ఉన్నాయి. తాజాగా కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన డా. గోసికొండ శ్రీరాములు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలోని సామాజిక శాస్త్ర విభాగంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ సహాయ ఆచార్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఎంపికయ్యారు. చేనేత కుటుంబానికి చెందిన కీ.శే. గోసికొండ కనకలక్ష్మి – జనార్ధన్ దంపతులకి వారీ పుత్రుడు ప్రభుత్వ టీచర్ గా చూడాలనే ఆశయం ఉండేది. శ్రీరాములు 2016 లో తన నాన్నను కోల్పోతే, గత ఐదు నెలల క్రితం తన తల్లిని కోల్పోయాడు. అయినప్పటికీ, వారి చివరి కోరికను తీర్చడానికి, దేశంలోని ఎన్నో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లోని ఉద్యోగ ఖాళీలకు దరఖాస్తు అప్లై చేస్తూ, ఇంటర్వ్యూలకు వెళ్లాడు తన . భగీరథ ప్రయత్నం చేసిన శ్రీరాములు కు దేశంలోనే పురాతనమైన, ఎంతో గొప్ప చరిత్ర కలిగిన, అతిపెద్ద విశ్వ విద్యాలయం అయిన బెనారస్ హిందూ యూనివర్శిటీ లో ఉద్యోగం సాధించాడు. డీఎస్సీ-2006 లో రెండు మార్కుల తేడాతో ప్రభుత్వ టీచర్ ఉద్యోగం పట్టు చేజారిపోయింది. అయినప్పటికీ, శ్రీరాములు ఏ మాత్రం కుంగిపోకుండా, ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ఎం ఈ డి ను చదివిన



అనంతరం ఎంఏ సైకాలజీ ని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో పూర్తి చేశాడు. శ్రీరాములుకు చదువు పట్ల ఉన్న ఆసక్తి, పట్టుదలను గమనించిన హెచ్ సి యు ప్రొఫెసర్లు – డా. నాగరాజు గుండిమేడ, డా. చంద్రి రాఘవ రెడ్డి లు పరిశోధన వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించారు. అల ఎంఫిల్. పి హెచ్డీ లను డా. నాగరాజు గుండిమేడ గారి మార్గదర్శకంలో పూర్తిచేశాడు. 'సిరిసిల్ల నేతన్నల కుటుంబాల్లో విద్య' అనే అంశంపై ఎన్ఫిల్డ్ అలాగే 'తెలంగాణలోని ఒక పట్టణంలో ప్రైవేట్ స్కూల్ ఎంపికకు గల సామాజిక కారణాలు' అనే అంశం పై పీహెచ్డీ పరిశోధన చేశాడు. అలా పరిశోధన చేస్తూనే కుటుంబాన్ని పోషించడానికి తన గైడ్ వద్ద ప్రాజెక్ట్ లు చేశాడు. పరిశోధన అనంతరం సికింద్రాబాద్ (అల్వాల్) లోని లయోలా కాలేజీ లో ఐదున్నర సం.లు పని చేశాడు. ఆ తర్వాత, మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోనున్న 'సర్దీ మూంజీ డి మెడ్ యూనివర్సిటీ ( ఎన్.ఎం.ఎం.ఎస్ )' గత మూడు సం.ల నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేసాడు. మంచి జీతం వస్తుంది, ఈ జీవితానికి ఇంకేం కావాలని శ్రీరాములు అనుకోలేదు. తన తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న ఆశయ సాధనకు నిత్యం ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. ఢిల్లీ లో నున్న ఎన్ సి ఆర్ టి , కొన్ని పేరుగాంచిన కాలేజీ ల్లో ఉద్యోగానికి ఇంటర్వ్యూ వరకు వెళ్లినా, ఫలితం దక్కలేదు. అయినా మొక్కవోని దీక్షతో, ఆత్మ ధైర్యం తో, సానుకూల దృక్పథంతో ఉద్యోగాలకు అప్లై చేశాడు. చివరగా పి హెచ్ యు లో ఉద్యోగానికి ఎంపికై, బుధవారం నాడు విధుల్లో చేరాడు. బ్రతికుండగానే తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజుల్లో, తల్లిదండ్రుల మరణాంతరం కూడా వారి కలలను సాకారం చేసిన శ్రీరాములు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. తన విజయం పట్ల తనకు చదువు చెప్పిన గురువులు, అక్కలు, భావలు, భార్య, కొడుకు, బంధువులు, మిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రంగాపూర్ మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా తెలిపారు

## అక్రమంగా మూడు ఎకరాల భూమిని పట్టా చేసుకున్న పెరుమండ్ల రాజబాబు రిమాండ్..

### -కేశవపట్నం సబ్-ఇన్స్పెక్టర్ కొత్తపల్లి రవి.

జనసముద్రం న్యూస్:
(అక్టోబర్ 23)హుజురాబాద్.
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోనిసోమారం గ్రామానికి చెందిన సుంకరి చందర్ తండ్రి సారయ్యకుచెందిన మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో ఒక ఎకరం




భూమిని అవసర నిమిత్తం అదే గ్రామానికి చెందిన పెరుమండ్ల రాజబాబు గౌడ్ కి అమ్మగా తను అక్రమంగా మూడు ఎకరాల భూమిని పట్టచెసుకొన్నాడని తన తండ్రికి తెలిసి అడగగా వీరి మద్య పలుమార్లు పంచాయితీ జరిగినప్పటికి భూమిని తిరిగి తన తండ్రి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో తన తండ్రి తీవ్ర మనస్తాపానికి గురి అయి కేశవపట్నం పొలిమెరలో పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకొని చనిపోయడని గతంలో సుంకరి చందర్ కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో దాఖస్తు ఇవ్వగా కేసు రిజిస్టర్ చేసి కేసును పూర్తి స్తాయిలో విచారణ చేసి బుధవారం సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన పెరుమండ్ల రాజబాబును అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారని కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

## ఎమ్మెల్యేలను కలిసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.23,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:–
మూసి ప్రక్షాళన పై భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ అనంతరం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని అసెంబ్లీ ప్రాంగణంలో కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ బీబీనగర్ మండల అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి తదితరులు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..
9494184136

# అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు

**-మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించే అర్హత ప్రతిపక్ష పార్టీలకు లేదు**

**-కోహెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య**

జనసముద్రం న్యూస్ కోహెడ
అక్టోబర్ 23 : (కోహెడ ప్రసాదరావు)

రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పది నెలల కాలంలో 50 కోట్ల నిధులను కోహెడ మండలానికి కేటాయి, వివిధ రంగాలలో మంజూరు చేసారని, అయితే అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేతలు ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రము లో పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ల సహకారంతో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజక వర్గానికి ఎన్నో నిధులు మంజూరు చేసి ఇంకా ఎన్నో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని చూస్తున్న మంత్రిని సోషల్ మీడియా లో ప్రతిపక్ష పార్టీలు ఏం చేయడం లేదు అని అనడంలో వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు.రోడ్లు,విద్య,వైద్యం కోసం కృషి చేస్తున్న మంత్రిని విమర్శించడం పద్ధతి కాదని అన్నారు.ఇప్పటి వరకు దాదాపు 50 కోట్ల



రూపాయల వరకు నిధులు వివిధ రకాల పనుల నిమిత్తం మంజూరు చేయడం జరిగింది.

గత 10 సం. రాలు పదవి కాలంలో ప్రతిపక్ష పార్టీలు చేసిన అభివృద్ధి ఏదో చూపించాలని ఆయన అన్నారు.

గత ప్రభుత్వం సి.యం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను చివరి దశలో ఇవ్వకపోగా వాటిని మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో లబ్దిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు.

రాష్ట్రంలో మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు వస్తే అందులో మన నియోజకవర్గానికి కేటాయించటం అది కూడా కోహెడ మండలంలో నియోజక వర్గ స్థాయి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తంగళ్ళపల్లి గ్రామంలో 180 కోట్ల రూపాయలతో 25 ఎకరాల స్థలంలో నిర్మాణం చేయుటకు మంజూరు చేయటం అనేది మనకు ఒక పెద్దవరం కాదా ప్రశ్నించారు. దానికి భూమిపూజచేయటంజరిగిందనిఆయనవివరించారు.

బి.ఆర్.ఎస్.హయాంలోఎన్నోసార్లు అడిగినా,రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన కార్యక్రమాలు చేసిన కూడా కురెల్లగ్రామప్రజలఆకాంక్షను నెరవేర్చలేకపోయారు. కానీ మన మంత్రి వారి సమస్యను అర్థం చేసుకుని ఇంత తక్కువ సమయంలో కురెల్ల గ్రామం కోసం 155లక్షలరూపాయలబీటిరోడ్డు మంజూరు చేశారు.

నారాయణపూర్ గ్రామంలో భారీ వర్షాలు కురిసినప్పుడు ఎటుకూడా వాహనాలు పోలేని పరిస్థితి ఒక లంక గ్రామం వలె ఉండేది. అది గమనించిన మన మంత్రి నారాయణపూర్ గ్రామ దశాబ్దాల కల అయిన హై లెవల్ బ్రిడ్జ్ మంజూరు చేయటం జరిగిందని తెలిపారు.

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయుట గూర్చి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి నిధులు మంజూరు చేసి మహిళల ద్వారా ప్రతి పాఠశాలలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు.

ఇప్పటి వరకు మంత్రి పొన్నం ప్రభాకర్ కోహెడ మండలానికి దాదాపు 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని తెలిపారు.

అన్ని రకాలుగా కోహెడ మండలాన్ని అభివృద్ధి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంను విమర్శించే అర్హత ప్రతిపక్ష పార్టీలకు లేదన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండిపల్లి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ లు జగన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నాయకులు ముద్దుల కిషన్, రాజేందర్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో ఉచిత చేప పిల్లల పంపిణీ

**- మత్స్యకారుల అభివృద్దె ప్రభుత్వ లక్ష్యం..**

**- ఎఫ్ డిఓ ఇంచార్జ్ మంజుల..**

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23: మత్స్యకారుల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందని ఎఫ్ డి ఓ ఇంచార్జ్ మంజుల తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రభుత్వం 100% సబ్సిడీపై అందజేస్తున్న 35-40 ఎం ఎం చేప పిల్లలను మత్స్య సహకార సంఘాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ కాజా మొయినుద్దీన్, వ్యవసాయ శాఖ అధికారిని రమ్యశ్రీ, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జక్కుల బాబు,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పెసరి రాజేశంలు హాజరై సంఘాలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ ఇన్చార్జి మంజుల మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలోని తొమ్మిది సంఘాలకుగాను దాదాపు 5లక్షల 80వేల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.సిజినల్ ట్యాంకులకు



సంబంధించి ఈ చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. సంఘాలకు ఉచిత చేపలను పంపిణీ చేసినందుకుగాను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు మచ్చ కార్లు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు గుళ్ల బాలయ్య,చెరుకు సంజీవ్, సభ్యులు గుళ్ళ వెంకటేశం,పిల్లి కొమురయ్య,పిల్లి శ్రీనివాస్,గూళ్ళ బాలయ్య,పిల్లి రమేష్,హనుమల్ల సురేష్,తదితరులు పాల్గొన్నారు

# పోటు మల్లారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ నాయకులు అంచలంచలుగా ఎదగాలని పిలుపు



చిగురుమామిడి(జనసముద్రం న్యూస్ ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోటు మల్లారెడ్డి రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన సందర్భంగా మల్లారెడ్డిని కాంగ్రెస్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్ లు కాంగ్రెస్ పార్టీ తరపున శాలువాలు కప్పి ఘనంగా సన్మాంచారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ సంగంలో ఉన్న అంచెలాంచలుగా ఎదగాలని,అన్ని రంగాల్లో రాణిచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కాటం సంపత్ రెడ్డి,గట్టు ప్రశాంత్,రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం కూల్చిన కట్టడాలు ఓకే, మరి మిగతా కట్టడాల సంగతి ఏంది సార్లు... అని ప్రశ్నిస్తున్న సామాన్య ప్రజలు..

**- మౌలాలి డివిజన్ లో యదేచ్ఛగా జరుగుతున్న అక్రమ కట్టడాలు: పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు**

**- మల్కాజిగిరి లో జరుగుతున్న అక్రమ కట్టడాల కోసం రాస్తే రామకోటిని మించిపోతుంది...**

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23: మల్కాజిగిరి లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతూనేఉన్నాయి.నామమాత్రాన మంగళవారం రెండు కట్టడాలపై కొరడా ఝులిపించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంకా లెక్కకు లేనన్ని జరుగుతున్న అక్రమ కట్టడాల సంగతి ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంటి నిర్మాణం అనుమతితో కమర్షియల్ కట్టడాల నిర్మాణాల కొంతమంది కడుతుంటే, జి ప్లస్ వన్ అనుమతులు తీసుకొని మూడు నాలుగు అంతస్తులు కడుతుంది మరి ఎందరో, మల్కాజిగిరి సర్కిల్ లో లెక్కకులేనన్ని అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. రోజు దినపత్రికల్లో అక్రమ కట్టడాలపై



వస్తున్న కథనాలకు స్పందించి మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు తూతూ మంత్రంగా కట్టడాలను కూల్చి చేతులు దులిపేసుకున్నారు. మల్కాజిగిరి లో జరుగుతున్న అక్రమ కట్టడాలు పై కథనాలు రాస్తే రామకోటిని మించిపోతుంది. సర్కిల్లో ఎటు చూసినా అక్రమ కట్టడాలే, కంటికి కనపడేటట్టు ఏదేచ్ఛగా జరుగుతున్న అక్రమ కట్టడాలపైఅధికారులు చర్యలు తీసుకోకపోవడంతో, అధికారుల తీరుపై ప్రజల్లో సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మల్కాజిగిరి సర్కిల్లో మౌలాలి,





వినాయక నగర్, మల్కాజిగిరి, గౌతమ్ నగర్, నేరేడ్మెట్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ కట్టడాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పై ఒక నజర్ వేయవలసిందిగా మల్కాజిగిరి పురప్రజలు కోరుతున్నారు.

# ఖానాపూర్ నియోజకవర్గంలోని టైగర్ జోన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి భారీ వాహనాలకు అనుమతి ప్రకటించాలనిరాష్ట్ర అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కు ఖానాపూర్ ఎమ్మెల్యే వినతి

ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 23,
(జనసముద్రం న్యూస్):

ఖానాపూర్ నియోజకవర్గంలోని టైగర్ జోన్ పరిధిలో సమస్యలను వివరించి, భారీ వాహనాల అనుమతి కొరకు రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎం డుబ్రియల్ కు బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్ వినతి పత్రం అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా భారీ వాహనాలకు అనుమతి లేకపోవడం తో ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్, కడెం, దస్తురాబాద్, జన్నారం మండలలు అభివృద్ధి లేదన్నారు. చిరు వ్యాపారస్తులకు, అమ్మకందారులకు, ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాలకు భారీ వాహనాలు రోడ్డుపై నడకపోవడంతో వస్తువులు అందకపోవడంతో వ్యాపారం సాగుతలేదన్నారు.

స్పందించి ఇప్పటికైనా ఖానాపూర్ నియోజకవర్గంలో



భారీవానులకు అనుమతించి అభివృద్ధిని సాగే విధంగా అటవీశాఖ అధికారులు జాతీయ రహదారి వాహనాలు నడిచే విధంగా అనుమతి ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, సయ్యద్ ఇసాక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# జన్నారంలో ప్రభుత్వ భూములు కెనాల్ చెరువు బఫర్ ఏరియాలలో ఇల్లు నిర్మాణాలకు అనుమతులు

**- చూసి చూడనట్టుగా వదిలేస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ గ్రామపంచాయతీ అధికారులు**

**- హైడ్రాను జన్నారంలోకి ప్రవేశపెట్టి ప్రభుత్వ భూములు బఫర్ ఏరియా**

**- కెనాల్ చెరువు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**

ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 23,
(జనసముద్రం న్యూస్) జన్నారం:

జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో ప్రభుత్వ భూములు బఫర్ ఏరియా కెనాల్ చెరువుల భూములు ఇల్లు నిర్మాణాలకుకబ్జాలుచేసిభవనాలునిర్మించుకుంటున్నారు. మండలంలోని పలు గ్రామాలైన చర్లపల్లి, కిష్టాపూర్, జన్నారం, రేండ్లగూడ, వడ్డేపల్లి చెరువు, చెక్కపల్లి కుంట, పోనకల్ ఊర చెరువు, చింతలపల్లి కుంటలు, బాదంపల్లికి మధ్య గ్రామ చెరువు, చింతగూడలోని చెరువులు కుంటలు, సింగరాయకొండ, తపాలపూర్, తదితర గ్రామాల్లో ప్రభుత్వం చెరువుల కెనాల్, బఫర్ ఎరీయాలలో ఇల్లు నిర్మాణాలు జరుగుతూ ఉన్న చూసి చూడనట్టుగా ఇరిగేషన్ గ్రామపంచాయతీ అధికారి చూస్తున్నారు. జన్నారం మండల రెవెన్యూ ఇరిగేషన్ గ్రామపంచాయతీ అధికారులు చెరువు ప్రభుత్వ భూములు కబ్జా చేసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరుగుతలేదు. జన్నారం మండల కేంద్రంలో ని వడ్డేపల్లి చెరువు నుండి 30 పీట్ల వెడల్పుతో కెనాల్ నీరు పొనకల్ ఊర చెరువు సర్వే నెంబర్ 400 లోకి గత 50 సంవత్సరాల నుండి రైతుల పంట పొలాలకు సరిపడా రెండు గంటలకు నిర్మల్ జిల్లా కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు నుండి కెనాల్ ద్వారా ప్రవహిస్తున్నాయి. జన్నారం మండల కేంద్రంలోని వడ్డేపల్లి చెరువు, చెక్కపల్లి కుంట, పొనకల్ ఉర చెరువు 400 బఫర్ ఏరీయా, ప్రభుత్వ కెనాల్ భూములలో ఇల్లు నిర్మాణాలు చేసినప్పటికీ రెవెన్యూ, ఇరిగేషన్,







గ్రామపంచాయతీ అధికారులు కబ్జా చేసిన వారి పైన ఇలాంటి చర్యలు తీసుకోవడం జరుగుతలేదు. చెరువుకు వెళ్లడానికి మధ్య ఉన్న కెనాల్ బఫర్ ఏరియా లు, ప్రభుత్వ భూములు భూ అక్రమనకు గురవుతున్నాయి. జన్నారం పట్టణం కేంద్రంలోని వడ్డేపల్లి చెరువు నుండి 30 ఫీట్ల వెడల్పుతో నీరు వచ్చే కెనాల్ కు బఫర్ ఏరియా లేకుండా, కెనాల్ అనుకొని, పైన స్లాబ్ వేసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని కబ్జాదారులు భవనాలు నిర్మించుకుంటున్నారు. తుకారం చౌరస్తా సమీపంలోని గత 50 సంవత్సరాల పైబడి కెనాల్ ద్వారా వడ్డేపల్లి చెరువు నుండి కెనాల్ ద్వారా నీరు పొనకల్ ఊర్ర చెరువులో చేరుతుండె దానికి. ప్రస్తుతం ఆ కెనాల్ కు గ్రామపంచాయతీ అధికారులు నాల పేరుతో ఆ కెనాల్ పైన సిమెంట్, ఇసుక, కంకర, కలిపి స్లాబ్ వేసిన పోనకల్ గ్రామపంచాయతీ అధికారులు నాలాకు అనుమతి ఇచ్చారుఅనిపట్టణవాసులుగుసగుసలాడుకుంటున్నారు.ప్రభుత్వ అధికారులు చూచి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములు, చెరువుల బఫర్ ఏరియా, కెనాల్ లు కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నించగా వారిపై ఎలాంటి చర్యలు మండల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తీసుకోవడం జరుగుతలేదు. రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ భూములు, చెరువుల బఫర్ ఏరియాలు తీస్తున్న హైడ్రాను జన్నారంలోకి ప్రవేశపెట్టి అనుమతి లేని ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని జన్నారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత 15 రోజుల క్రితం జన్నారం మండల నాయకులు ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది. స్పందించి ఇప్పటికైనా జన్నారంలో హైడ్రాను ప్రవేశపెట్టి ప్రభుత్వ భూములను రెవెన్యూ, ఇరిగేషన్, గ్రామపంచాయతీ అధికారులు ప్రభుత్వ కెనాల్ చెరువు బఫర్ ఏరియా భూములను స్వాధీనం చేసుకోవాలని జన్నారం మండలంలోని గ్రామల ప్రజలు కోరుకుంటున్నారు.

# పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

## విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై అనూష



చొప్పదండి(జనసముద్రం న్యూస్): పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ అనే కార్యక్రమం నిర్వహించబడింది ఇందులో భాగంగా గీతవిద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు సంబంధించిన విద్యార్థులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి స్టేషన్లోని విధులు ఎలా నిర్వహిస్తారు ఎలా కేసులు రిజిస్టర్ చేస్తారు, పోలీస్ స్టేషన్లో ఏవిధమైన రికార్డులు మెయిన్టైన్ చేస్తాము, తుపాకుల గురించి టెక్నాలజీ లో వచ్చిన మార్పుల, ఆపద సమయంలో ఎలా రెస్పాండ్ అవుతాం అనే విషయాలు, డయల్ 100 నెంబర్ ఏవిధంగా పనిచేస్తుంది మొదలగు విషయాలను విద్యార్థులకువివరించడం జరిగింది. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారికి ఉన్న సందేహాలను అడిగి నివృతి చేసుకున్నారు గీతవిద్యాలయం ప్రిన్సిపల్ లింగరావు విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కొండమడుగులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.23,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు,మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య,పిఎసిఎస్ డైరెక్టర్లు చింతల శ్రీనివాస్ రెడ్డి,కె.కృష్ణారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెలిమి శ్యామ్, కొండమడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్,దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, ఆమిదాల పాండు గౌడ్,పిఎసిఎస్ సీఈవో మెరుగు శివశంకర్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram